
బాబు సంతకం జన సంబరం



అభాగ్యుల కోసం మళ్లీ అన్న క్యాంటీన్లు



పట్టణాలు, నగరాల్లో నిరుపేదలు, వలస కూలీలు, పేద విద్యార్థులకు అన్నపూర్ణగా మారిన అన్నా క్యాంటీన్లు జిల్లాలో తిరిగి తెరుచుకోనున్నాయి. 2014-19 నడుమ చంద్రబాబు ప్రభుత్వం ఎన్టీయార్ పేరిట అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మున్సిపల్ పట్టణాలు, నగరాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్లు నిరుపేదల కడుపు నింపాయి. కేవలం ఐదు రూపాయలకే కడుపు నిండా టిఫిన్, భోజనం లభించేది. ముఖ్యంగా చదువుల కోసం గ్రామీణ ప్రాంతాల నుంచీ పట్టణాలు, నగరాలకు వచ్చే పేద విద్యార్థులు ఇక్కడ కడుపు నింపుకుని చదువులు కొనసాగించేవారు. అలాగే నిర్మాణ పనులకు, ఇతరత్రా పనులకు వచ్చే వలస కూలీలకు కూడా అతి తక్కువ ఖర్చుతో ఆకలి తీరేది. ఆస్పత్రులకు వైద్యం కోసం వచ్చే రోగులు, వారి సహాయకులకు కూడా అన్నా క్యాంటీన్లు కారు చౌకగా ఆహారాన్నందించేవి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి, చిత్తూరు, పుత్తూరు, నగరి, శ్రీకాళహస్తి, మదనపల్లె, పలమనేరు, పుంగనూరు తదితర చోట్ల 17 క్యాంటీన్లు ఏర్పాటయ్యాయి. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చీ రాగానే రాజకీయ కక్షసాధింపు చర్యగా ఈ క్యాంటీన్లను మూసివేసింది. తాజా ఎన్నికల్లో వీటిని తిరిగి తెరుస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు గురువారం సంబంధిత ఫైలుపై సంతకం చేశారు. దీంతో తిరుపతి జిల్లాలోనే తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, గూడూరు, వెంకటగిరిల్లో అన్నా క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయి.

2.71 లక్షలమందికి పెన్షన్ పెంపు

తిరుపతి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి):ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం చంద్రబాబు చేసిన ఐదు సంతకాలతో జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమంది పేదలకు, వందలాది నిరుద్యోగ ఉపాధ్యాయులకు మేలు కలగనుంది. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా 2.71 లక్షల మంది పేద వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సామాజిక భద్రతా పెన్షన్లు పొందుతున్నారు. 2014కు మునుపు వీరికి నెలవారీ కేవలం రూ. 200 మాత్రమే పెన్షన్ వచ్చేది. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి రూ. వెయ్యికి పెంచారు. 2019లో దాన్నే రెండు వేలకు పెంచారు.జగన్ ప్రభుత్వం నాలుగేళ్ళలో ఏడాదికి రూ. 250 చొప్పున పెంచుతూ రూ. 3 వేలు చేసింది.కూటమి ప్రభుత్వం ఏర్పడితే నెలవారీ పెన్షన్ మొత్తాన్ని రూ. 3 వేల నుంచీ రూ. 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు గురువారం ముఖ్యమంత్రి హోదాలో తొలి సంతకం పెన్షన్ పెంపు ఫైల్‌పై చేశారు. దీనివల్ల జిల్లాలోని 2.71 లక్షలమంది పేదలకు నెలకు రూ. రూ. 27.41 కోట్లు, ఏడాదికి రూ. 325.77 కోట్ల చొప్పున అదనపు లబ్ధి కలగనుంది. రానున్న ఐదేళ్ళలో ఏకంగా రూ. 1628.86 కోట్ల అదనపు లబ్ధి కలగనుంది.వ్యక్తిగతంగా చూసినా ఒక్కో పెన్షనర్ ఏడాదికి రూ. 12 వేలు, ఐదేళ్ళలో రూ. 60 వేలు అదనంగా అందుకోనున్నారు.

మెగా డీఎస్సీతో భర్తీ కానున్న 600 టీచర్ పోస్టులు

చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గురువారం మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం చేశారు. 2014-19 నడుమ చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన రిక్రూట్‌మెంట్ తప్ప 2019-24 నడుమ వైసీపీ ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఎన్నికల ముంగిట కంటితుడుపుగా నోటిఫికేషన్ ఇచ్చినా పలు సాంకేతిక అభ్యంతరాల నడుమ హైకోర్టు ఆదేశాలతో భర్తీ ప్రక్రియ ఆగిపోయింది. ఇపుడు చంద్రబాబు ప్రభుత్వం ఎలాంటి సాంకేతిక అవరోధాలు లేకుండా భర్తీ ప్రక్రియ చేపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ కానుండగా జిల్లాలో సుమారు 600 పోస్టులు భర్తీ కానున్నాయి. ఐదేళ్ళకు పైబడి ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఇది తీపి కబురు.

నైపుణ్యాల గణనతో యువతకు మేలు!


నైపుణ్యాల గణన చేపట్టడం వల్ల జిల్లా యువతలో నైపుణ్యాలు కలిగిన వారు ఎందరు, లేని వారు ఎందరనేది తేలనుంది. దాన్ని బట్టి ప్రభుత్వం ఆయా కేటగిరీలకు చెందిన వారికి ఉపాధి కల్పించడానికి ఏమి చేయాలో ఆలోచించి నిర్ణయం తీసుకునే అవకాశముంటుంది. జీవనోపాధులకు నైపుణ్యాలు లేని వారికి ఆయా రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, ట్రైనింగ్ ఇవ్వడం జరగనుంది. ఇప్పటికే నైపుణ్యాలు సాధించిన వారికి అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నాలు జరగనున్నాయి. సీఎం చంద్రబాబు ఈ ఫైలుపై కూడా సంతకం చేయడంతో జిల్లాలో నిరుద్యోగ యువతకు మేలు కలగనుంది.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుతో రైతులకు, లాయర్లకు ఊరట

వైసీపీ ప్రభుత్వం రూపొందించిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ భూముల యజమానులను, రైతులను తీవ్రంగా భయపెట్టిన సంగతి తెలిసిందే. దానికి తోడు భూ వివాదాలపై కోర్టులను ఆశ్రయించే అవకాశం కూడా ఈ చట్టంలో లేకపోవడంతో న్యాయవాదులు కూడా ఆందోళనలకు దిగిన సంగతి తెలియంది కాదు. తాజా ఎన్నికల్లో కూటమి పార్టీలకు ప్రధాన ప్రచారాస్త్రంగా మారిన ఈ చట్టాన్ని తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిన సంగతి తెలిసిందే. చెప్పిన మాట ప్రకారం గురువారం చంద్రబాబు ఈ చట్టాన్ని రద్దు చేస్తూ ఫైలుపై సంతకం చేయడం భూముల యజమానులకు, రైతులకు, న్యాయవాదులకు ఊరటనిచ్చింది.

శ్రీవారి ఆశీస్సులతోనే ఎదిగా


తిరుమల వెంకన్న ఆశీస్సులతో అంచెలంచెలుగా ఎదిగా. రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడంతో పాటు దేశ రాజకీయాల్లో కూడా మంచి పాత్ర పోషించే స్థాయికి చేరుకున్నా.ఏ సంకల్పం తీసుకున్నా ఒక నిమిషం వేంకటేశ్వరస్వామిని తలుచుకుని ముందుకు వెళ్లడం నాకు అలవాటు. చదువుకునే రోజుల్లో కూడా దేవుడికి మొక్కు తీర్చుకునేందుకు మంగాపురం నుంచి కొండకు నడిచివచ్చేవాళ్లం.బ్రహ్మోత్సవాల రోజుల్లో ఉపవాసముండి పూజల తర్వాత మధ్యాహ్నం భోంచేసేవాళ్లం.



ఎదురు చూసిన యాత్రికులకు, అభిమానులకు బాబు నమస్కారం

టీటీడీ నుంచే ప్రక్షాళన మొదలు

ఈ ఐదేళ్లలో తిరుమలలో ప్రసాదాలు మొదలుకుని పరిశుభ్రత వరకూ తిలోదకాలు ఇచ్చేశారు.పెద్దఎత్తున అవకతవకలు జరిగాయి.గంజాయి, అన్యమత ప్రచారం, లిక్కర్, నాన్‌వెజ్, ఇష్టానుసారం పైరవీలు చేసేందుకు కేంద్రంగా తిరుమలను మార్చేశారు.కక్షసాధింపు చర్యలు వుండకూడదు కానీ చెడ్డ వ్యక్తులను శిక్షించి మంచి వాళ్లను కాపాడుకోకపోతే దేవుడు కూడా సహకరించడు. తిరుమల పవిత్రమైన దివ్యక్షేత్రం.ఇక్కడ ఏడుకొండల వాడా వెంకట రమణా, ఓం నమో వేంకటేశాయా అనే భక్తుల నినాదాలు తప్ప మరొకటి వినిపించకుండా చూస్తాం. దేశమే కాదు... ప్రపంచం మొత్తం అభినందించేలా టీటీడీని తీర్చిదిద్దుతాం.



శ్రీవారి ఆలయంలో బాబు ధ్యానముద్ర

దటీజ్ చంద్రబాబు



రేణిగుంట, జూన్ 13: తిరుమల పర్యటన ముగించుకున్న చంద్రబాబు విజయవాడ వెళ్లేందుకు రేణిగుంటలోని విమానాశ్రయం చేరుకున్నారు.అక్కడ వేచి వున్న సామాన్య ప్రజలను గుర్తించి వాహనం దిగి గ్యాలరీల వద్దకు వెళ్లి వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అక్కడే ఆ సమస్యలను చదివి పక్కనే ఉన్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.గతంలో ముఖ్యమంత్రిగా వున్న జగన్ విమానాశ్రయానికి ఎప్పుడు వచ్చినా లోపలకు ప్రత్యేక కాన్వాయ్‌లో వెళ్లిపోయేవారు.సమస్యలను విన్నవించేందుకు ఆశతో వచ్చిన ప్రజలకు నిరాశ మిగిల్చేవారు.

శ్రీవారి సేవలో సీఎం

తిరుమల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల పర్యటన ప్రశాంతంగా ముగిసింది. సంప్రదాయ వస్త్రధారణ, నుదుట తిరునామంతో గురువారం ఉదయం 8గంటలకు కుటుంబసభ్యులతో కలిసి చంద్రబాబు వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్దకు చేరుకున్నారు. సీఎం హోదాలో మహద్వారం నుంచి ఆలయంలోకి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ ఎప్పటిలానే క్యూలైన్ ద్వారా మహద్వారం వద్దకు చేరుకున్న చంద్రబాబుకు శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితుల బృందం, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. అక్కడి నుంచి ధ్వజస్తంభాన్ని తాకి గర్భాలయానికి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకున్న చంద్రబాబుకు శేషవస్త్రాన్ని సమర్పించారు. అనంతరం రంగనాయకమండపానికి చేరుకోగా వేదపండితులు ఆశీర్వదించారు.జేఈవో తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నప్రసాదాలను స్వీకరించిన సీఎం 8.55 గంటలకు ఆలయం వెలుపలకు వచ్చారు.

జనాల్లో దూసుకుపోయిన చంద్రబాబు

సీఎం చంద్రబాబు శ్రీవారి దర్శన అనంతరం ఆలయం వెలుపలకు వచ్చి వాహనం వద్దకు చేరుకోవాలి. సెక్యూరిటీ అధికారులు, పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది ఆ మేరకు రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసి భక్తులను గొల్లమండపం వెనుకభాగంలో కట్టడి చేశారు. అయితే ఆలయం వెలుపలకు వచ్చిన చంద్రబాబు అఖిలాండం వద్దకు వెళ్లాలని చెప్పడంతో గొల్లమండపం పక్కనే ఉన్న దారి గేట్లను తెరిచారు. అక్కడినుంచి చంద్రబాబు భారీ సంఖ్యలో ఉన్న జనాల మధ్యలోనే ముందుకు వెళ్లారు. ఎస్ఎస్‌జీ సెక్యూరిటీ కాన్వాయ్ వద్దనే ఉండిపోవడంతో సాధారణ సెక్యూరిటీ సిబ్బందితో సహాయంతో అఖిలాండం వద్దకు చేరుకున్నారు. పక్కనే ఉన్న పెద్దజీయర్ మఠానికి వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. తర్వాత అఖిలాండం వద్ద కొబ్బరికాయలు సమర్పించారు. సీఎం జనాల మధ్యలో వెలుతున్న సమయంలో పోలీసు ఉన్నతాధికారుల్లో టెన్షన్ కనిపించింది.



శ్రీవారి ఆలయంలోకి క్యూలైన్లో వెళుతున్న చంద్రబాబు



శ్రీవారి ఆలయంలో కుటుంబ సభ్యులతో, ఎమ్మెల్యేలు, టీడీపీ ప్రముఖులతో బాబు

ముందుండి నడిపించండి

రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే ఇక కుదరదు.ఎర్రచందనం స్మగ్లరుకు ఏకంగా ఎమ్మెల్యే సీటు ఇచ్చే ధైర్యం చేశారంటే వ్యవస్థను ఎంత పాడు చేశారో తెలుస్తోంది. చాలా ప్రక్షాళన చేయాల్సిన అవసరముంది. శ్రీవారి సాక్షిగా చెబుతున్నా.మంచిని ప్రోత్సహిస్తా. చెడును తుంగలో తొక్కేస్తా.మేమొస్తే న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ నమ్మకం పెట్టుకున్నారు.ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. గడిచిన ఐదేళ్లలో జరిగిన నష్టంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. తిరిగి పునర్నిర్మించుకోవాల్సిన అవసరముంది. ఆ శక్తిని దేవుడు టీడీపీకి ఇచ్చాడు. ప్రజలు కూడా ఓట్లు వేశాం పనైపోయింది అనుకోకుండా ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నా.

వడివడిగా బడికి

- తొలిరోజు 72 శాతం విద్యార్థుల హాజరు
- ఉపాధ్యాయుల హాజరు శాతం 98.02



తిరుపతి(విద్య), జూన్ 13: పాఠశాలలు మళ్లీ తెరుచుకున్నాయి. ఉదయమే నిద్దురలేచి.. స్నానపానాదులు పూర్తిచేసుకుని.. పుస్తకాల బ్యాగులు వీపునకు తగిలించుకుని.. కారియర్లు చేతబట్టి వడివడిగా బడికి చేరే ఉరుకుల పరుగుల జీవనం మళ్లీ ప్రారంభమైంది. ఈ దృశ్యాలే జిల్లావ్యాప్తంగా గురువారం కనిపించాయి. పెద్దలతో వాహనాలపై, ఆటోల్లోనూ, స్కూలు బస్సుల్లోనూ విద్యార్థులు పాఠశాలలకు తరలివచ్చారు. దాంతో తిరుపతి, ఇతర నగర, పట్టణ ప్రాంతాల్లో ఉదయం పాఠశాలలకు వెళ్లే సమయంలోనూ, సాయంత్రం ఇళ్లకు వచ్చే సమయంలో రోడ్లపై రద్దీ పెరిగింది.

72 శాతం హాజరు

జిల్లాలోని ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలలతోపాటు 2334 ప్రభుత్వ పాఠశాలలు తెరుచుకున్నాయి. ఇందులో 1,817 ప్రాథమిక, 194 ప్రాథమికోన్నత, 323 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 1,48,776 విద్యార్థులు ఉండగా వీరిలో 75,130 మంది బాలికలు, 73,646 మంది బాలురు ఉన్నారు. వీరందరిలో తొలిరోజు 72 శాతం మంది విద్యార్థులు బడులకు వచ్చారు. అలాగే 98.02 శాతం మంది ఉపాధ్యాయులు హాజరయ్యారని అధికారులు తెలిపారు.

70 శాతం స్టూడెంట్ కిట్లు పాఠశాలలకు

తొలిరోజు సాయంత్రానికి సుమారు 70 శాతం స్టూడెంట్ కిట్లు మండల కేంద్రాల నుంచి పాఠశాలలకు చేరుకున్నట్టు విద్యాశాఖాధికారులు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్యకు అణుగుణంగా 1,48,776 బ్యాగులు, యూనిఫారాలు, బూట్లు, 8,61,642 నోటు పుస్తకాలు, 1,06,958 బెల్టులు, 29,527 డిక్షనరీలు, 12,87,775 ఎన్.టి బుక్స్ జిల్లాకు చేరాయి. ఎంఈవోలు దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు. కిట్లు, నోటు పుస్తకాలను పాఠశాలలకు చేరవేశారు. ఐతే వీటిలో బ్యాగులు ఇప్పటి వరకు కేవలం నాలుగు మండలాలకే పూర్తిస్థాయిలో పంపిణీ జరిగింది. 30 మండలాలకు సరఫరా కాలేదు. బూట్లు ఇప్పటి వరకు 30 మండలాలకు పూర్తిస్థాయిలో సరఫరాకాగా మరో నాలుగు మండలాలకు పంపిణీ జరగాల్సిఉంది. శుక్రవారం నుంచి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు ఇవ్వనున్నారు. స్టూడెంట్ కిట్లను నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ద్వారా విద్యార్థులకు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన కార్యక్రమంగా ఎకో క్లబ్ పేరిట పిల్లలతో మొక్కలు నాటించడం, పర్యావరణ పరిరక్షణ, నీటి ఆదా గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పాలిసెట్ అడ్మిషన్లు ప్రారంభం

- నేటినుంచి తరగతులు

తిరుపతి(విద్య), జూన్ 13: పాలిసెట్-2024 మొదటి ఫేజ్ అభ్యర్థులకు సీట్ అలాట్‌మెంట్ పూర్తయి, ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ముందుగా విద్యార్థులు తమ వద్ద ఉన్న యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌తో https://appolycet.nic.in/Default.aspxలో లాగిన్ అవ్వాలి. తర్వాత అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అలాగే సెల్ఫ్ రిపోర్టింగ్ సిస్టమ్ ఆప్షన్ ద్వారా జాయినింగ్ అయితే అడ్మిషన్ నెంబరు వస్తుంది. ఆ తర్వాత జాయినింగ్ రిపోర్టును డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ రెండు కాపీలను, గతంలో కౌన్సెలింగ్ రోజున సమర్పించిన ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను తీసుకుని సీట్ అలాట్ అయిన కళాశాలలో ఫిజికల్‌గా హాజరై అడ్మిషన్ తీసుకోవాలి. ఈ సమయంలో ఎలాంటి ఒరిజినల్ సర్టిఫికెట్లను సమర్పించాల్సిన అవసరం లేదు. ఈనెల 19వ తేదీలోపు ఇలా చేయని విద్యార్థుల సీట్ క్యాన్సిల్ అవుతుంది. కాగా, విద్యార్థులకు తరగతులు మాత్రం శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.







తిరుమలలో యాత్రికుల మధ్య దూసుకెళుతున్న చంద్రబాబు-అఖిలాండం వద్ద టెంకాయ కొడుతూ-పెద్ద జీయర్‌స్వామి ఆశీస్సులందుకుంటున్న చంద్రబాబు కుటుంబం-శ్రీవారి ఆలయంలోని రంగనాయక మండపంలో కుటుంబ సభ్యులతో చంద్రబాబు

పద్మావతి అమ్మవారి సేవలో సీఎం చంద్రబాబు



సీఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న పులివర్తి నాని దంపతులు

తిరుచానూరు, జూన్ 13: ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశాక తొలిసారిగా తిరుచానూరులోని పద్మావతి అమ్మవారిని గురువారం కుటుంబ సమేతంగా చంద్రబాబు నాయుడు దర్శించుకున్నారు. ఆలయం వద్ద సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దంపతులకు జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో గోవిందరాజన్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మొదట వీరు ధ్వజస్తంభానికి నమస్కరించాక గర్భాలయంలో మూలమూర్తిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ వేదపండితులు ఆశీర్వచన మండపంలో వేదాశీర్వచనం చేసి.. అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో సుమారు 20 నిమిషాలు గడిపారు. అనంతరం చంద్రబాబు ఆలయం వెలుపలకు బయటకు రాగానే భక్తులు, స్థానికులు సీఎం.. సీఎం అంటూ నినాదాలు నినాదాలు చేయడంతో వారిని వారించి ఆలయం వద్ద గోవిందనామస్మరణ చేయాలని.. అభివాదం చేసి బయల్దేరి వెళ్లారు. అంతకుముందు ఆలయం వద్ద సీఎం చంద్రబాబుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు స్వాగతం పలికారు. చంద్రబాబుతో పాటు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి ఉన్నారు. గతంలో వీవీఐపీలు దర్శనానికి వస్తే ఆలయం వద్ద దుకాణాలు మూసి పరదాలు కట్టి భక్తులకు ఇబ్బంది కల్గించేవారు. చంద్రబాబు రాక సందర్భంగా ఎలాంటి హడావుడి లేకుండా యథావిధిగా స్థానికులు, భక్తులు ఆలయ పరిసరాల్లో కలియదిరిగారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, బాబుస్వామి, సూపరింటెండెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

పాకాల తెలుగు తమ్ముళ్లకు ఆత్మీయ పలకరింపు

పాకాల: సీఎం చంద్రబాబు గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో తిరుపతి విమానాశ్రయంలో పాకాల తెలుగు తమ్ముళ్లను ఆత్మీయంగా పలకరించారు. పాకాల మాజీ జడ్పీటీసీ కనుమూరి సురేష్ చౌదరి, తెలుగు యువత నేతలు చంద్రబాబుతో కరచాలనం చేసి, శుభాకాంక్షలు తెలిపారు.



తిరుపతి విమానాశ్రయంలో సీఎం చంద్రబాబుతో కరచాలనం చేస్తున్న మాజీ జడ్పీటీసీ సురేష్ చౌదరి

చంద్రబాబును కలిసిన ఎస్ఆర్ఎం ఛాన్సలర్



సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పారివేందర్, సత్యనారాయణన్

మంగళగిరి, జూన్ 13: ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఛాన్సలర్, పార్లమెంటు మాజీ సభ్యుడు డాక్టర్ టీఆర్ పారివేందర్, వర్సిటీ అధ్యక్షుడు డాక్టర్ పి.సత్యనారాయణన్‌లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉండవల్లిలోని నివాసంలో కలుసుకున్నారు. చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తుందని, ప్రజల సంక్షేమానికి ప్రణాళికాబద్ధమైన పాలన అందించాలని పారివేందర్ ఆకాంక్షించారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని సత్యనారాయణన్ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధితోపాటు అమరావతి పునర్నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని, ఎస్ఆర్ఎం వర్సిటీకి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.

రోడ్లు, బ్రిడ్జిలు బాగు చేద్దాం

- నివేదికలు సిద్ధం చేయండి
- అధికారులకు ఎమ్మెల్యే నాని ఆదేశం



పులివర్తి నానికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

చంద్రగిరి, జూన్ 13: మండలవ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కాలువలను బాగు చేద్దామని, వ్యయాన్ని అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశించారు. చంద్రగిరి అతిథి గృహంలో గురువారం మండల పరిషత్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ.. చంద్రగిరి నుంచి శ్రీనివాస మంగాపురం వరకు రోడ్డు అధ్వానంగా ఉందన్నారు. యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేపట్టాలన్నారు. అర్హులైన ముస్లింలకు ఇంటి స్థలాలు, రైతుల పట్టాపాస్ పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. స్కూళ్లు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా రెవెన్యూ అధికారులు పరిష్కరించాలన్నారు. తాను అవినీతికి పాల్పడనని, అధికారులు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా అధికారులు విధులు నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం టీడీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. వారి సూచనలు, సలహాలు తీసుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్దామన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, ఎంపీడీవో డాక్టర్ వెంకటసూర్యసాయి, డిప్యూటీ తహసీల్దార్ అమృత, ఆర్‌అండ్‌బీ ఈఈ మధుసూదనరావు, డీఈఈ సూర్యనారాయణరెడ్డి, జేఈఈ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

బండ వేషంలో మిట్టమీద గంగమ్మ



చంద్రగిరి, జూన్ 13: చంద్రగిరిలో మిట్టమీద గంగమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు బండ వేషంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. బండ వేషంలో అమ్మవారిని అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్‌రెడ్డి, ఉభయదారులు, స్థానికులు పాల్గొన్నారు.

నేడు ఆర్సీపురం మండల సమావేశం

రామచంద్రాపురం, జూన్ 13: ఆర్సీపురం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10గంటలకు ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో ప్రత్యూష తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. గత సమావేశంలో చర్చించిన సమస్యలపై అధికారులు వివరణతో హాజరు కావాలని సూచించారు.

అమ్మవారి సేవలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్

తిరుచానూరు, జూన్ 13: పద్మావతి అమ్మవారిని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గురువారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద సూపరింటెండెంట్ శేషగిరి స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనవెంట బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.



అమ్మవారి ఆలయం వద్ద కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

శ్రీవారికి మొక్కు చెల్లించిన తెలుగు తమ్ముళ్లు



తిరుచానూరు, జూన్ 13: రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావాలని, చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని విజయం సాధించాలని తిరుపతి రూరల్ మండల టీడీపీ నేతలు శ్రీవారికి మొక్కుకున్నారు. గురువారం తిరుమలలో శ్రీవారికి తలనీలాలు సమర్పించి ఆ మొక్కు చెల్లించుకున్నారు. వీరిలో.. టీడీపీ నేతలు అమిలినేని మధు, మధుశేఖర్, కత్తి సుధ, శ్రీనివాసులు, శ్రీధర్‌నాయుడు, సాయి రాయల్, గోపి, బ్రహ్మయ్య చౌదరి తదితరులున్నారు.

సి.మల్లవరంలో టీడీపీ నేతల విజయోత్సవర్యాలీ



తిరుపతి రూరల్: సి.మల్లవరం పంచాయతీల్లో టీడీపీ నాయకులు గురువారం విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. పార్టీ గ్రామ ఇన్‌చార్జ్ మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో తొలుత గ్రామదేవత నడివీధి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడినుంచి ర్యాలీగా పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అధికారులు, ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా మనోహర్‌చౌదరి మాట్లాడుతూ 30ఏళ్ల తర్వాత చంద్రగిరిలో పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలుపొంది రికార్డ్ సృష్టించారన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సౌదీ అరేబియాలో ఎన్ఆర్ఐల సంబరాలు



సౌదీ అరేబియాలో కేక్ కట్ చేస్తున్న వడ్లమూడి సారథినాయుడు

చంద్రగిరి, జూన్ 13: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సౌదీ అరేబియాలో టీడీపీ ఎన్ఆర్ఐలు సంబరాలు చేసుకున్నారు. సౌదీ అరేబియా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వడ్లమూడి సారథినాయుడు ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. రియాద్‌లోని ఓప్రవేటు కంపెనీలో కేక్ కట్ చేసి, అందరికీ పంచిపెట్టారు. నగరం కుమార్, కొమ్మల్లగుంట చంద్రబాబు, కామేశ్వర్, పోకూరు దేవరాజులు, సుదర్శన్, ఆనంద మల్లిశెట్టి, ఈశ్వర్, గౌతమ్, కిరణ్‌కుమార్, చక్రపాణి, నరేష్, మురళి, తారక్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టుకు మంచి రోజులు

- విమాన మంత్రిత్వ శాఖ దక్కడంతో ప్రయాణికుల్లో చిగురించిన ఆశలు
- అంతర్జాతీయ స్థాయి అభివృద్ధికి ఛాన్స్
- తిరుమలకు పెరగనున్న తాకిడి
- ఎయిర్‌కార్గోకు దండిగా అవకాశాలు



రేణిగుంటలోని విమానాశ్రయం

రేణిగుంట, జూన్ 13: రేణిగుంటలోని విమానాశ్రయం అభివృద్ధిపై ఆశలు చిగురించాయి. కేంద్రంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఇక్కడి ఎయిర్‌పోర్టుకు మంచిరోజులు వస్తాయని ప్రయాణికులు విశ్వసిస్తున్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు రోజూ అధిక సంఖ్యలో భక్తులు విమానాల్లో వస్తుంటారు. విదేశీ భక్తులు కూడా వస్తుంటారు. ఈ విమానాశ్రయంలో అంతర్జాతీయ స్థాయి విమానాలు దిగే అవకాశం లేకపోవడంతో చాలామంది చెన్నై, హైదరాబాద్ విమానాశ్రయాలకు చేరుకుని అక్కడినుంచి కనెక్టింగ్ విమానాలలో రేణిగుంట వస్తున్నారు. ఇప్పటివరకూ ఈ ఎయిర్‌పోర్టు అంతర్జాతీయ స్థాయిలో దీన్ని అభివృద్ధి చేసేందుకు సరైన ప్రయత్నాలు జరగలేదు. ఈ దిశగా కృషి మొదలైతే విమానాశ్రయానికి ఎయిర్ ట్రాఫిక్ పెరుగుతుంది. దేశంలోని మరిన్ని ప్రాంతాల నుంచి డొమెస్టిక్ విమానాల రాకపోకలు పెరుగుతాయని భావిస్తున్నారు. ఫలితంగా ఆదాయం కూడా పెరుగుతుంది.

డీజీసీఏ అనుమతులకు నిరీక్షణ

రేణిగుంట విమానాశ్రయంలో అంతర్జాతీయ విమానాలు దిగేందుకు ఇప్పటికే రన్‌వేలను విస్తరించారు. ఢిల్లీ నుంచి అనుమతులు రావడమే తరువాయి. కేంద్ర మంత్రి చొరవ తీసుకుంటే ఆగమేఘాలపై అనుమతులు వస్తాయంటున్నారు. ఈ ఎయిర్‌పోర్టుకు చెన్నై విమానాశ్రయం ద్వారా సిగ్నలింగ్ వ్యవస్థ కొనసాగుతోంది. హైదరాబాద్ నుంచి రేణిగుంటకు విమానంలో వచ్చే క్రమంలో సగభాగం శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి టవర్ సిగ్నల్స్ అందుతాయి. సగభాగం చెన్నై నుంచి అందుతాయి. విమానాల సురక్షిత రాకపోకలకు ఇవి ఎంతో కీలకం. ప్రమాదాల నివారణకు దోహదపడతాయి. వాతావరణ మార్పుల సమయంలో ప్రమాదం జరగకుండా సిగ్నలింగ్ వ్యవస్థ భద్రతగా నిలుస్తుంది. గతంలో చిత్తూరు జిల్లాకు బయలుదేరిన మాజీ సీఎం వైఎస్సార్ విమాన ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు ఇక్కడ సిగ్నలింగ్ వ్యవస్థ లేదని గుర్తించారు. అయినా దాని ఏర్పాటుకు ప్రయత్నాలు చేయలేదు. కృష్ణపట్నం పోర్టు, దుగ్గరాజపట్నం పోర్టుకు నేవల్ రక్షణ వ్యవస్థ ఏర్పాటైతే తద్వారా రేణిగుంట విమానాశ్రయానికి సొంత సిగ్నల్ టవర్‌ను ఏర్పాటు చేసుకోవచ్చునని అధికారులంటున్నారు.

ప్రచారం లేక మూతపడిన కార్గో

ఇక్కడి పాత విమానాశ్రయంలో కరోనా ముందు విమాన కార్గో ఏర్పాటు చేశారు. దీనిపై విస్తృత ప్రచారం చేయకపోవడంతో ఎవరికీ తెలియడం లేదు. విమాన కార్గోను పునఃప్రారంభిస్తే ఆదాయం పెరిగే అవకాశముంది. ఎయిర్‌పోర్టుకు చేరువగా ఆరు లేన్ల నేషనల్ హైవే ఉంది. దీంతో పాటు శ్రీసిటీకి కనెక్టింగ్ రోడ్లను ఏర్పాటు చేస్తే అక్కడి ఉత్పత్తులు చెన్నై నుంచి కాకుండా రేణిగుంట నుంచే రవాణా చేయవచ్చు. కడప, నెల్లూరు జిల్లాలో మామిడి పండ్లు, అరటిపండ్లు, బొప్పాయి, నెల్లూరు చేపలు, రొయ్యలు లాంటివి ఈ కార్గో ద్వారా ఎగుమతి చేసుకునే వీలుంటుంది. మన రాష్ట్రానికి చెందిన నాయకుడు విమానయాన శాఖ బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో రేణిగుంట ఎయిర్‌పోర్టు అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

పొంచి ఉన్న కంచి ప్రభావం

అరక్కోణం-కాంచీపురం ప్రధాన రహదారి మధ్య అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని తమిళనాడు ప్రభుత్వం కృతనిశ్చయంతో అడుగులేస్తోంది. ఇప్పటికే వంద ఎకరాల స్థలాన్ని గుర్తించింది.. అరక్కోణం నుంచి నగరికి కేవలం 25 కిలోమీటర్లు. తిరుమలకు 80 కిలోమీటర్లు. ఈ విమానాశ్రయం నిర్మిస్తే ఆ ప్రభావం రేణిగుంటపై పడే అవకాశముంది. రేణిగుంటలో అంతర్జాతీయ విమానాలు దిగే వీలు లేకపోవడంతో విదేశీ భక్తులు కంచికి వచ్చి రోడ్డు మార్గాన తిరుమలకు వస్తారని చెబుతున్నారు

అందని పరిహారం

- వేట సాగక.. పూట గడవక.. మత్స్యకార గ్రామాల్లో ఆకలికేకలు
- నేటితో ముగియనున్న చేపల వేట నిషేధం



వేట ఆగిపోవడంతో 60 రోజులుగా సముద్రపు ఒడ్డున ఉన్న బోట్‌లు

కోట, జూన్ 13: కడలిని నమ్ముకొని జీవనం సాగించే గంగపుత్రులు 60 రోజులుగా ఆకలితో అలమటిస్తున్నారు. చేపలవేట నిషేధం అయిపోయినప్పటికీ నిషేధ పరిహారం పైసాకూడా అందకపోవడంతో అధికారులను శాపనార్థాలు పెడుతున్నారు. సముద్రతీర ప్రాంతాలైన కోట, వాకాడు, చిల్లకూరు మండలాల్లో 14 మత్స్యకార గ్రామాల్లో 1800 మంది మరబోట్‌లు కలిగి చేపలవేటకు వెళ్లే మత్స్యకారులు ఉన్నారు. వీరంతా చేపల వేటతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. సముద్రంలో చేపలు గుడ్లు పెట్టే దశ, పిల్లలు ఉత్పత్తి అయ్యే సమయంలో వాటికి ఎలాంటి భంగం కలిగించకుండా ఉండేందుకు మత్స్యశాఖ 61 రోజులపాటు చేపల వేటను నిషేధించింది. ఈ ఏడాది ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు ఆయా మండలాల్లోని మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా కఠినమైన ఆంక్షలు విధించింది. అప్పటి నుంచి మత్స్యకారులు చేపల వేటకు విరామం పలికారు. చేపలవేట తప్ప ఏ ఇతర పనులు చేతకాని మత్స్యకారులు ఇళ్లకే పరిమితమైపోయారు.

వేట నిషేధ సమయంలో పరిహారం ఏదీ....?

సముద్రంలో చేపలవేట నిషేధించిన కాలంలో అర్హులైన గుర్తింపు పొందిన ప్రతి మత్స్యకార కుటుంబానికి గత ప్రభుత్వం రూ.10వేలను పరిహారంగా ప్రకటించింది. ఆ పరిహారాన్ని నిషేధ సమయంలోనే అందించాల్సి ఉండగా, గత ప్రభుత్వంకాని, మత్స్యశాఖ అధికారులు కానీ పట్టించుకున్న పాపానపోలేదు. పరిహారం కోసం మత్స్యకార కుటుంబాలన్నీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నాయి. ప్రధానంగా కోట మండలం గోవిందపల్లిపాళెంలో మత్స్యకారుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వీరి ఆకలికేకలు, ఆర్తనాదాల గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో లబోదిబోమంటున్నారు.

అధికారులకు ముందేచెప్పాం

మత్స్యకారుల పరిహారంపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. ఇక్కడ వాస్తవ పరిస్థితులను తెలియజేశాం. మత్స్యకార కుటుంబాలను ఆదుకుంటాం. పరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

- రెడ్యానాయక్, ఎఫ్‌డీవో

శ్మశాన రోడ్డుపై నిర్మాణమా..?



తిరుపతి రూరల్, జూన్ 13: తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ పరిధిలోని రామ్‌దాస్ కాలనీలో శ్మశానానికి వెళ్లే సిమెంటు రోడ్డుపై ఓ వ్యక్తి నిర్మాణం చేపట్టడం వివాదాస్పదమైంది. గతంలో సర్వేనెంబరు 226/2, 226/4లో శ్మశానానికి బండిబాట ఉండేది. ఈమార్గంలో పంచాయతీ నిధులతో దాదాపు 15 అడుగుల వెడల్పుతో సిమెంటు రోడ్డు నిర్మించారు. ఈ భూమిలో కొంతభాగం తన పట్టాలో ఉందని ఓవ్యక్తి గురువారం నిర్మాణ పనులను ప్రారంభించాడు. అప్పట్లో ఈ భూమి ఖాళీగా ఉండడంతో సిమెంటు రోడ్డును కొంత పెంచి వేశారని, సర్వే చేయగా రోడ్డు ఉన్న స్థలంలో కొంతభాగం తనపట్టాలో ఉందంటున్నారు. దీనిపై సర్వే చేయాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే ఆరణికి సన్మానం



తిరుచానూరు, జూన్ 13: తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును జిల్లా వీఆర్వో అసోసియేషన్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను శాలువాతో సత్కరించారు. వీఆర్వో అసోసియేషన్ తిరుపతి డివిజన్ అధ్యక్షుడు చెంగల్‌రాయులు తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేసిన వారిని శిక్షించకపోతే వ్యవస్థపై ప్రభావం

- ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు



రఘురామకృష్ణరాజుకు స్వాగతం పలుకుతున్న టీడీపీ నాయకులు

రేణిగుంట, జూన్ 13: తప్పు చేసిన వారిని శిక్షించకపోతే వ్యవస్థపై ఆ ప్రభావం చూపుతుందని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు అభిప్రాయం పడ్డారు. గురువారం రేణిగుంట విమానాశ్రయంలో ఆయనకు టీడీపీ నాయకులు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో తనపై జరిగిన దాడిపై మెడికల్ రిపోర్ట్‌తో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పాలన మారిన తరువాత పోలీసులు తీరు కూడా మారాలన్నారు. ఏ పదవిచ్చినా బాధ్యతగా వ్యవహరిస్తానన్నారు. అనంతరం తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

నిలిచిన 'మీ-సేవ'లు

చిత్తూరు కలెక్టరేట్, జూన్ 13: ఐటీ సర్వర్లు హోల్డ్‌లోకి వెళ్లడంతో మీ-సేవల్లో సేవలు నిలిచిపోయాయి. విజయవాడ ఎస్‌డీసీ డేటా సెంటర్‌లో సర్వర్ల సమస్య, నెట్వర్క్ సమస్యలతో జిల్లాలోని మీసేవలు ఆగిపోయాయి. జిల్లాలో ఏపీ ఆన్‌లైన్ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో సీఎంఎస్ ఆధ్వర్యంలో 450, మున్సిపాలిటీల్లో డీఎంసీ ఆధ్వర్యంలో 104 కేంద్రాలు ఉండగా, వాటిలో 80 శాతం కేంద్రాల నిర్వాహకులు గత ఐదేళ్లుగా చాలా ఇబ్బంది పడ్డారు. ఎందుకంటే సచివాలయాల ద్వారా కొన్ని సేవలను అందించడంతో మీసేవలకు వివిధ సర్వీసులు అందించే అవకాశం లేకుండా కేంద్రాల నిర్వహణ కష్టంగా మారింది. ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదలయ్యాక మీ-సేవ కేంద్రాల వద్ద ప్రజలు వివిధ సేవలకోసం క్యూకట్టారు. అప్పట్లో జగన్ ఫొటోతో ఉన్న సర్టిఫికెట్లు నిలుపుదల చేసి, రాజముద్రతో సర్టిఫికెట్ల జారీ మొదలుపెట్టారు. కేవలం వారం రోజులు మాత్రమే ఈ విధమైన సేవలు అందించగలిగారు. పరిస్థితి సాధారణ స్థితికి చేరుకునే లోగానే విజయవాడలో ఐటీ, ఏపీఫైబర్ నెట్ కార్యాలయాలపై ప్రభుత్వ తనిఖీలు చేపట్టడంతో ఐటీ సర్వర్లు హోల్డ్‌లోకి వెళ్లాయి. ఫలితంగా మీ-సేవలో సేవలు ఆగాయి. 10 రోజులు దాటినా అవుతున్నా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీటిపై దృష్టిపెట్టేంతవరకు సమస్య పరిష్కారమయ్యే మార్గం కనిపించడం లేదు.

నిమ్మనపల్లిలో పునుగు పిల్లి

నిమ్మనపల్లి, జూన్ 13: మండలంలోని కొండయ్యగారిపల్లి పంచాయతీ వెంకోజిగారిపల్లిలో గురువారం తన ఇంటి వద్ద అరుదైన పుగుగుపిల్లిని హోంగార్డు శ్రీనివాసులు కనుగొన్నారు. తెల్లవా రు జామున వేకువ జామున తన ఇంటి వద్ద కుక్కలు మొరుగుతుండగా వెళ్లి చూడగా అక్కడ పొదల్లో పిల్లి లాంటి జంతువు కనిపించిదన్నారు.వెంటనే కుక్కలను తోలి ఆ పిల్లిని పట్టుకుని గోనెసంచిలో వేశాడు. అయితే ఆ పిల్లి ఆకారం మరోలా ఉండటంతో అటవీ సిబ్బందికి సమాచారం అందించాడు. అటవీ శాఖ సిబ్బంది వచ్చేంత వరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దానిని ఉంచారు. అనంతరం అటవీశాఖ గార్డు దీప అక్కడకు చేరుకుని పిల్లిని పరిశీ లించి దాని ఫోటోను తీసి ఉన్నతాధికారులకు పంపగా వారు పునుగు పిల్లిగా గుర్తించారు. అనంతరం అటవీ సిబ్బంది తవళం అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీనేల్మేశ్వరస్వామి ఆలయం వద్ద అడవిలో దానిని వదిలి పెట్టారు. కాగా తిరుమలేశుడి అభిషేక సేవకు పునుగు పిల్లి తైలాన్ని ప్రతి శుక్రవారం వాడతారు. ఈ కారణంగానే శ్రీవారు నిత్యం ప్రకాశిస్తుంటాడని చెబుతుంటారు.



తిరుమలలో వృద్ధుడి మృతి



తిరుమల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో గురువారం ఓ వృద్ధుడు మృతి చెందాడు. ప్రధాన కల్యాణకట్టలోని మరుగుదొడ్ల సమీపంలో సుమారు 60 ఏళ్ల వయసున్న వ్యక్తి ఎలాంటి కదలికల్లేకుండా పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. అక్కడే ఉన్న వైద్య సిబ్బంది పరిశీలించి, నాడి తక్కువగా కొట్టుకుంటోందని తెలియజేయడంతో అశ్విని ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి.. అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. కాగా, వృద్ధుడి వ్యక్తిగత వివరాలేమీ లభ్యం కాలేదు. ఆచూకీ తెలిసినవారు 0877 2263654, 94407 96771 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

సాయిసుధా ఆస్పత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సుధారాణి

తిరుపతి(వైద్యం), జూన్ 13: సాయిసుధా ఆస్పత్రిలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 50 మందికిపైగా బాధితులకు ఉచితంగా కంటి పరీక్షలను ఆస్పత్రి ఎండీ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మధుమేహం ఉన్నవారు రెటినోపతి బారిన పడకుండా మూడు నెలలకు ఒకసారి తప్పకుండా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. లేదంటే శాశ్వతంగా కంటి చూపును కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. సిబ్బంది చిట్టెమ్మ, హిమబిందు, మహేష్, సునీత తదితరులు పాల్గొన్నారు.

తిరుమల డీఎస్పీని తక్షణం బదిలీ చేయండి

ఎస్పీకి టీడీపీ నగరాధ్యక్షుడి విజ్ఞప్తి

తిరుపతి(నేరవిభాగం), జూన్ 13: తిరుమల డీఎస్పీ శ్రీనివాసాచారి, శ్రీసిటీ డీఎస్పీ వైడేశ్వరరావు, సీఐ శివాజీలపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకు టీడీపీ నగరాధ్యక్షుడు చినబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఎస్పీ కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. సీఎం చంద్రబాబు తిరుమల పర్యటన సందర్భంగా ఆయన్ను కలిసి సమస్యలు తెలియజేయడానికి వెళుతుంటే గాయత్రి నిలయం వద్ద తిరుమల డీఎస్పీ శ్రీనివాసాచారి, శ్రీసిటీ డీఎస్పీ వైడేశ్వరరావు, ఎస్ఐ శివాజీ తమపై దౌర్జన్యం చేసి, అవమానంగా ప్రవర్తించారని చెప్పారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీడీపీ నాయకులు, ముఖ్యమంత్రి మధ్య విభేదాలు వచ్చేలా ప్రవర్తించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు

రెండు బైక్‌లు, 1.5 కిలోల సరుకు స్వాధీనం

తిరుపతి(నేరవిభాగం), జూన్ 13: తిరుపతిలోని పలు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని రూరల్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 1.5 కిలోల గంజాయి, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. సీఐ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. కర్ణాటక రాష్ట్రం మైసూరు జిల్లా గిరిదర్శిని లేఅవుట్‌లో ఉంటున్న భరత్, యలహంకకు చెందిన కార్తీక్ అంజన్ కుమార్ కొంతకాలంగా తిరుపతిని అడ్డాగా చేసుకుని గంజాయి విక్రయిస్తున్నారు. వీరు బెంగళూరు నుంచి గంజాయిని దిగుమతి చేసుకుని, ఇక్కడ విక్రయించి, సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై అందిన సమాచారంతో తిరుపతి రూరల్ మండలం రామానుజపల్లె సర్కిల్ వద్ద సీఐ వినోద్‌కుమార్, ఎస్ఐ షేక్షావల్లి, సిబ్బంది కలసి తనిఖీలు చేపట్టారు. ఇద్దరు బ్యాగులతో అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకుని విచారించారు. వారివద్ద చిన్న, చిన్న ప్యాకెట్లు కలిగిన గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వీరితోపాటు చిన్నపిల్ల వాడు ఉన్నాడు. వారి వద్ద నుంచి రెండు బైక్‌లు, 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి.. తిరుపతి మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వద్ద హాజరుపరచగా నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. బాలుడిని జువైనల్ హోమ్‌కు తరలించాలని ఆదేశించారు.

బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు

మంగళం, జూన్ 13: మంగళం పరిధిలోని ఆర్టీసీ డిపో స్టాపింగ్ వద్ద గురువారం రోడ్డు దాటుతున్న సుందరయ్య అనే వృద్ధుడిని బస్సు ఢీకొంది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. వృద్ధాశ్రమంలోని సహచర వృద్ధులు తెలిపిన వివరాల మేరకు.. సుందరయ్య ఆరు నెలలుగా రాస్ వృద్ధాశ్రమంలో ఉంటున్నాడు. గురువారం ఉదయం తిరుపతి రూరల్ పరిధిలోని అవిలాలలో ఉంటున్న కొడుకు, కూతుళ్ల వద్దకు వెళ్లి వస్తానని వెళ్లాడు. తిరిగొచ్చేటపుడు మంగళం డిపో వద్ద ఆటోదిగి రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వృద్ధాశ్రమ నిర్వాహకులు బాధితుడిని రుయాస్పత్రికి తరలించారు. ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది.

ఇద్దరు అంతర్రాష్ట్ర దోపిడీ దొంగల అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), జూన్ 13: ఇద్దరు అంతర్రాష్ట్ర దోపిడీ దొంగలను తిరుపతి క్రైం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి దాదాపు 25 లక్షలు విలువ చేసే 400 గ్రాముల బంగారు నగలు, 2.25 కిలోల వెండి ఆభరణాలు, టీవీలు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి క్రైం డీఎస్పీ రవికుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలో పలు ప్రాంతాల్లో దోపిడీలకు పాల్పడుతూ లక్షలాది రూపాయలు విలువ చేసే ప్రజలు సొత్తును అపహరిస్తున్నారు. ఈ క్రమంలో తిరుపతి, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, నారాయణవనం, వెంకటగిరి, చిత్తూరు పోలీసు స్టేషన్ల పరిధిలో 11 ఇంటి దొంగతనాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు అందాయి. ఎస్పీ ఆదేశాలతో రెండ్రోజులుగా నిందితుల కోసం క్రైం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. క్రైం డీఎస్పీ రవికుమార్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు కళా వెంకటరమణ, రామకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు రవి, గోపీకృష్ణ, బసవరాజు రమేష్, శ్రీనివాస్, వినాయకం వేర్వేరు బృందాలుగా విడిపోయి గాలించారు. వేదిక్ యూనివర్సిటీ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని పట్టుకుని విచారించగా నేరాలు బయటపడ్డాయి. దాంతో వీరిని తమిళనాడు రాష్ట్రం నీలగిరి జిల్లా గూడళ్లూరు గ్రామానికి చెందిన మగేష్ మణికంఠ, పశ్చిమ గోదావరి జిల్లా తంగేలా మూడి గ్రామానికి చెందిన షేక్ ఆలీ మొహిద్దీన్‌లుగా గుర్తించి, అరెస్టు చేశారు. మగేష్ మణికంటపై తిరుపతి, నారాయణవనం, రేణిగుంట, వెంకటగిరి ప్రాంతాల్లో 50 కేసులున్నాయి. షేక్ ఆలీ మొహిద్దీన్‌పై 40 కేసులుండగా, నిడదవోలు స్టేషన్‌లో రౌడీషీట్ ఉందని డీఎస్పీ తెలిపారు.

మహిళా వర్సిటీ వీసీకి 'సాంబయ్య' పురస్కారం



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూన్ 13: గుంటూరుకు చెందిన సాంబయ్య స్మారక పురస్కారాన్ని పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీ భారతి స్వీకరించారు. గుంటూరులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ఆమెకు ప్రదానం చేశారు.



తిరుమలలో చంద్రబాబుతో వ్యాపారవేత్త ఉప్పలపాటి సాయి చౌదరి



ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అక్షయ క్షేత్రంలో మానసిక వికలాంగులకు అన్నదానం చేస్తున్న తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంకు మాజీ డైరెక్టర్ భువన కుమార్‌రెడ్డి

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.48 కోట్లు

తిరుమల,జూన్13(ఆంధ్రజ్యోతి):శ్రీవారిహుండీ ఆదాయం రూ.3.48కోట్లు లభించింది. మంగళవారం ఉదయం నుంచి రాత్రివరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ బుధవారం పరకామణి లెక్కింపులు నిర్వహించి, గురువారం ఉదయం ప్రకటించింది. ఇక, బుధవారం 75,068 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 33,372 మంది తలనీలాలు సమర్పించారు.

గోవిందుడి ఆలయంలో నేడు పుష్పయాగం

తిరుపతి (కల్చరల్), జూన్ 13: గోవిందరాజ స్వామి ఆలయంలో శుక్రవారం పుష్పయాగం జరగనుంది. ఇందులోభాగంగా గురువారం రాత్రి6.30గంటల నుంచి ఆలయంలో సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా విష్వక్సేనులు ఆలయమాడవీధుల్లోవిహరించారు.శుక్రవారం ఉదయం 9.30 గంటలకు గోవిందరాజస్వామికి స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పుష్పయాగం జరగనుంది. సాయంత్రం ఆరు గంటలకు వీధి ఉత్సవం నిర్వహిస్తారు.

మళ్లీ గరుడ వారధిగా మారుతుందా?

వైసీపీ పనిగట్టుకుని మార్చిన పేరుపై ప్రజల్లో అసంతృప్తి



గరుడవారధి అనే పేరు మళ్లీ వస్తుందా, రాదా అనే చర్చ తిరుపతి నగరంలో వినిపిస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వంలో రూపుదిద్దుకుని మొదలైన నిర్మాణ పనులు వైసీపీ అధికారంలోకి రాగానే ఆగిపోయిన సంగతి తెలిసిందే. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో తిరిగి పనులు మొదలు పెట్టారు. 24 నెలల్లో పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రావలసిన వారధి నిర్మాణానికి సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో ముక్కీ మూలిగీ నాలుగున్నరేళ్లకు గాని పూర్తి కాలేదు. చంద్రబాబు విజన్‌గా ప్రజల్లో గుర్తింపు పొందిన గరుడవారధి అనే పేరును వైసీపీ నేతలు మార్చేశారు. టీడీపీ గురుతులేవీ కనిపించరాదు, వినిపించరాదు అనే కారణంతో 'శ్రీనివాస సేతు'గా నామకరణం చేశారు. అయితే వారధి మీద వరుసగా ఉన్న దీపపు స్తంభాల మీద ఉన్న గరుడిడి లోహపు బొమ్మలు చూస్తున్న జనం మాత్రం దీనిని గరుడ వారధిగానే గుర్తిస్తున్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి టీడీపీ రావడంతో జనంలో ఉన్న గరుడవారధి అనే పేరునే తిరిగి కొనసాగిస్తారనే ప్రచారం జరుగుతోంది.

- తిరుపతి ఆంధ్రజ్యోతి

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై హర్షం



స్వీట్లు పంచుకుంటున్న న్యాయవాదులు

తిరుపతి(లీగల్), జూన్ 13: ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని తిరుపతి బార్ అసోసియేషన్ స్వాగతించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.గోపీచంద్, మాజీ అధ్యక్షుడు దినకర్, న్యాయవాదులు నెల్లూరు యోగానంద్, లగిశెట్టి వెంకటరమణ, గాజుల కృష్ణయ్య, భార్గవ్‌రాయల్, రాజేష్, సుమన్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాదులు స్వీట్లు పంచుకున్నారు.

శుభ పరిణామం : బీజేపీ

తిరుపతి (జీవకోన): ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు శుభ పరిణామమని బీజేపీ నాయకుడు నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ యాక్టును రద్దు చేస్తామన్న హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకోవడంపై ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించడం అభినందనీయమని చెప్పారు. యువతకు నైపుణ్యత పెంచేందుకు నైపుణ్యత గణనపై మరో సంతకం చేయడం ఎన్డీయే కూటమి నిజాయితీకి నిదర్శనమన్నారు.

సేంద్రియ ఉత్పత్తులు ఆరోగ్యానికి మంచిది

మూడ్రోజుల సిరి సంత తరంగ్ ప్రారంభం





ప్రదర్శనను ప్రారంభించిన అతిథులు - సేంద్రియ కూరగాయలు

తిరుపతి (కల్చరల్), జూన్ 13: ప్రకృతి పరంగా సాగుచేసిన సేంద్రియ ధాన్యం, పండ్లు, కూరగాయలు ఆరోగ్యానికి మంచిదని వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం ఉదయం మహతి వేదికగా మూడ్రోజుల తిరుపతి సిరి సంత తరంగ్ ప్రారంభమైంది. నాబార్డు ఏపీ రీజియన్ జీఎం డాక్టర్ కేవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. రైతుల నుంచి నేరుగా వినియోగదారులకు అందేలా ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఉపకరిస్తుందన్నారు. నాబార్డు డీజీఎం సీఆర్ అబువరాజన్, సప్తగిరి గ్రామీణ బ్యాంకు అధ్యక్షుడు ఏఎస్ఎన్ ప్రసాద్, రాస్ ఎండీ వెంకటరత్నం నాయుడు, మెప్మా పీడీ రాధమ్మ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రదర్శనశాలను ప్రారంభించారు. ఇందులో రైతులు, చేనేత కుటుంబాలకు చెందిన 40 స్టాల్స్ ఉన్నాయి. ఇందులో సేంద్రియంగా తయారు చేసిన చిక్కీలు, బెల్లం, నూనెలు, చిరుతిళ్లు, తేనె, బియ్యం, ధాన్యం, మసాలా పొడులు, గింజలు, సౌందర్య ఉత్పత్తులు ఉన్నాయి. శనివారం వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుంది.

మెగా డీఎస్సీ విడుదలపై నిరుద్యోగుల హర్షం

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నేతలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూన్ 13: మెగా డీఎస్సీ విడుదలపై సీఎం చంద్రబాబు తొలి సంతకం చేయడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్వీయూనివర్సిటీ ప్రధాన గ్రంథాలయం వద్ద చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకులు భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకులు హరికృష్ణ యాదవ్, ఆర్కే నాయుడు, తదితరులు మాట్లాడారు. సీఎంగా చంద్రబాబు తొలి సంతకం డీఎస్సీపైనే పెట్టడం సంతోషకరమన్నారు. ఏకంగా 16వేల 347 పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడం పట్ల నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపినట్టు అయ్యిందన్నారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో పేదల ఆకలి తీర్చడం శుభ సూచకమన్నారు. వృద్ధుల పింఛను రూ.4వేలకు పెంచడం రికార్డు అన్నారు. వైసీపీ పాలనలో సర్వనాశనమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించడం చంద్రబాబుకే సాధ్యమని చెప్పారు. కూటమి ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఎస్వీయూనివర్సిటీ అభివృద్ధికి కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తుందని చెప్పారు. నాయకులు రమేష్, చిట్టిబాబు, వెంకటేశ్వర్లునాయుడు శ్రీరామ్, సోమేష్, బషీర్, రామంజి, రమేష్, రఘు, పెద్దయ్య, లక్ష్మన్న, రంగన్న, సురేష్, ఆంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థ మరింత పటిష్టం: ఆపస్

తిరుపతి(విద్య): మెగా డీఎస్సీ ఫైల్‌పై సీఎం చంద్రబాబు మొదటి సంతకం చేయడంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థ మరింత పటిష్టం కానుందని ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు శవన్నగారి బాలాజి పేర్కొన్నారు. ఇది నిరుద్యోగులకు వరం కానుందని అభిప్రాయపడ్డారు. దీనికి ఆపస్ తరఫున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

తండ్రిని చంపిన కూతురు

అట్లకాడతో కొట్టి చంపిన వైనం - ఇష్టంలేని పెళ్లి చేసుకొమ్మనడమే కారణం! - హతుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు



హత్యకు గురైన దొరస్వామి (ఫైల్ ఫొటో)

మదనపల్లె అర్బన్, జూన్ 13: కన్న తండ్రిని ఓ కూతురు అట్లకాడతో కొట్టి దారుణంగా హత్య చేసింది. బుధవారం రాత్రి మదనపల్లె పీఅండ్‌టీ కాలనీలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం మేరకు... చిత్తూరు జిల్లా సదుం మండలం, చెరుకువారిపల్లెకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇ దొరస్వామి (62) మదనపల్లె పీఅండ్‌టీ కాలనీలో స్థిరపడ్డారు. దిగువ కురవంకలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆయన జూలైలో పదవీ విరమణ చేయాల్సి ఉంది. భార్య లత ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. బీఎస్సీ, బీఈడీ చదివిన కుమార్తె హరిత(24), దొరస్వామి కలిసి ఉంటున్నారు. తాను సన్నిహితంగా ఉన్న ఒకరికి రూ.10 లక్షలు ఇచ్చిన హరిత.. కొద్ది రోజుల క్రితం తండ్రిపై ఒత్తిడి తెచ్చి నివాసం ఉంటున్న ఇంటిని తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకుంది. కుమార్తెకు పెళ్లి ప్రయత్నాలు చేస్తున్న దొరస్వామి ఓ సంబంధం చూశారు. అయితే ఆ అబ్బాయి వద్దంటూ హరిత తన తండ్రితో గొడవ పడింది. బుధవారం రాత్రి 11.45 గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి అరుపులు, కేకలు వినపడటంతో చుట్టుపక్కల వారు ఇంటి వద్దకు చేరుకుని, రక్తపు మడుగులో ఉన్న దొరస్వామిని గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. మదనపల్లె వన్‌టౌన్ సీఐ వల్లీబసు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. విచారణలో మొదట్లో పొంతన లేని సమాధానాలు చెప్పిన హరిత తరువాత నేరాన్ని అంగీకరించింది. అట్లకాడతో తలపై బలంగా మోది హత్య చేసినట్లు ఒప్పుకుంది. నిందితురాలిని వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. హత్య జరిగిన ఇంటిని, పరిసరాలను గురువారం ఉదయం మదనపల్లె డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి సందర్శించారు. ఈ సంఘటనపై మదనపల్లె రూరల్ సీఐ శేఖర్, వన్‌టౌన్ సీఐ వల్లీబసు, టూటౌన్ సీఐ యువరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు. హతుడి బంధువు డాక్టర్ నారాయణయ్య ఫిర్యాదు మేరకు హరితపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు.

రేణిగుంట రైల్వే స్టేషన్లో 'చెక్క'చెదరని బెంచీలు



తిరుపతి (ఆటోనగర్) జూన్13: దక్షిణ భారత దేశంలో శతాబ్దం క్రితం ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చెక్క బెంచీలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ప్రయాణికులకు ఉపయోగపడుతున్నాయి. ఆంగ్లేయుల హయాంలో ప్రయాణికుల కోసం 130 ఏళ్ల క్రితం రేణిగుంట రైల్వే స్టేషన్‌లో టేకు కొయ్యలతో అప్పటి మద్రాస్ సదనన్ మరాఠా రైల్వే (ఎంఎస్ఎంఆర్) అధికారులు వీటిని ఏర్పాటు చేశారు. శతాబ్దం గడచినా టేకు బెంచీలు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు సేవలందిస్తున్నాయి. ఇటీవల స్టేషన్‌లో ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పించిడానికి ఏర్పాటు చేసిన స్టీల్ కుర్చీలు కూడా మరమ్మతులకు గురయ్యాయి. ఈ బెంచీలు మాత్రం పటిష్టంగా ఉన్నాయి. కొన్ని బెంచీలను అధికారులు తమ సిబ్బంది అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇవి మరో 50 ఏళ్ళు నిలిచి ఉపయోగపడతాయని అధికారులు,ఉద్యోగులు భావిస్తున్నారు.

ముక్కంటి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

శ్రీకాళహస్తి, జూన్ 13: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యాన్నదాన పథకానికి గురువారం విశాఖపట్నానికి చెందిన భక్తులు పోతురాజు దంపతుల పేరు మీద రూ.లక్ష విరాళం అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. ఆలయ అధికారులు సతీష్‌మాలిక్, నాగభూషణంనాయక్, సిబ్బంది రవి, గోపాల్, శ్రీనాథ్, పార్థసారథి పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా గురుదక్షిణామూర్తికి పూజలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మేథో గురుదక్షిణామూర్తికి గురువారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ముందుగా కలశ ప్రతిష్ట ఏర్పాటు చేశారు. అనంతరం వినాయక పూజల కలశ పూజ వైదిక కతృవులు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన పరదాలు

తిరుమలలో పరదాల తొలగింపు



పరదాలు తొలగించిన అనంతరం బారికేడ్లు

తిరుమల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా తిరుమలలో ఏర్పాటు చేసిన పరదాలను పోలీసులు తొలగించారు.చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో పోలీసులు అతిథిగృహం సమీపంలో పరదాలను ఏర్పాటు చేశారు. దీనిపై సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి లోకేశ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గత సీఎం జగన్ పర్యటన తరహాలో అనవసరపు ఆంక్షలకు దూరంగా ఉండాలని ఆదేశించారు. పాత పద్ధతులను వీడాలని సూచించారు. దీంతో గురువారం ఉదయానికి పూర్తిస్థాయిలో పరదాలను తొలగించారు.

స్థానికులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇంటి వద్ద సందడి కొనసాగుతోంది. రాయలసీమలో అత్యధిక మెజారిటీతో గెలిచిన ఆరణిని అభినందించేందుకు అన్ని వర్గాల ప్రజలు వస్తుండటంతో ఆయన నివాసం గురువారం సాయంత్రం కోలాహలంగా మారింది. ఎంఆర్‌పల్లె మాజీ సర్పంచ్ మమత, స్విమ్స్ సీనియర్ వైద్యుడు శివశంకర్, మున్సిపల్ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల టీడీపీ అధ్యక్షుడు రాజు యాదవ్ నేతృత్వంలో పలువురు తిరుమల సమస్యలను తెలుసుకున్నారు. అనుమతి లేని హాకర్ లైసెన్సులు రద్దుచేసి, స్థానికులకు న్యాయం చేయాలని కోరారు. తిరుమల వాసులకు అండగా ఉంటామని ఆరణి హామీ ఇచ్చారు.

చంద్రబాబును కలిసిన టీడీపీ నేతలు



చంద్రబాబుకు బుద్ధుడి విగ్రహాన్ని అందజేస్తున్న కంకణాల రజనీకాంత్

తిరుపతి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు తిరుమల పర్యటనకు వచ్చిన సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు ఆయనకు బుద్ధుడి విగ్రహాన్ని అందించారు.గాలి పవన్, జయచంద్ర నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఆయనవెంట ఉన్నారు.

చంద్రబాబును కలిసిన ఎస్‌ఆర్‌ఎం ఛాన్సలర్



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పారివేందర్, సత్యనారాయణన్

మంగళగిరి, జూన్ 13: ఏపీ ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయం ఛాన్సలర్, పార్లమెంటు మాజీ సభ్యుడు డాక్టర్ టీఆర్ పారివేందర్, వర్సిటీ అధ్యక్షుడు డాక్టర్ పి.సత్యనారాయణన్‌లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉండవల్లిలోని నివాసంలో కలుసుకున్నారు. చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తుందని, ప్రజల సంక్షేమానికి ప్రణాళికాబద్ధమైన పాలన అందించాలని పారివేందర్ ఆకాంక్షించారు. అమరావతిలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని సత్యనారాయణన్ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధితోపాటు అమరావతి పునర్నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని, ఎస్‌ఆర్‌ఎం వర్సిటీకి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.

పాఠశాలలు ప్రారంభం



పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు

గూడూరు, జూన్ 13: వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. సెలవులలో సరదాగా గడిపిన విద్యార్థులు చదువులకు సిద్ధమయ్యారు. గూడూరు పట్టణ, మండలంలో 89 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. 7,226 మందికి పైగా విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. విద్యార్థులకు అనుగుణంగా బోధనను అందించేందుకు సుమారు 30 మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, బూట్లు రాలేదని సిబ్బంది పేర్కొన్నారు. పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడాయి.

అభివృద్ధి పనులపై కార్యాచరణ



నాడు-నేడు పనుల వివరాలు తెలుసుకుంటున్న టీడీపీ నాయకులు

వాకాడు, జూన్ 13: మండల అభివృద్ధి కార్యాచరణ కార్యక్రమాన్ని సోమవారం నుంచి ఏఎంసీ కార్యాలయం వేదికగా ప్రారంభిస్తున్నట్లు వాకాడు మండల టీడీపీ నాయకులు తీర్మానించారు. మండలంలోని స్వర్ణముఖినది గెస్ట్‌హౌస్‌లో టీడీపీ మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి, సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గురువారం టీడీపీ నాయకులు చర్చించారు. అనంతరం నాడు-నేడు పనుల్లో భాగంగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వాస్పత్రి, ఎస్‌ఎఎల్‌సీఈఎఫ్ పాఠశాల భవనాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. త్వరలోనే టీడీపీ ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. దోశకాయల కృష్ణమూర్తి, కుంచం దయాకర్, జనార్ధన్‌రెడ్డి, తుమ్మల మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైద్యఖర్చులకు ఆర్థికసాయం



ఆర్థికసాయం చేస్తున్న పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ నాయకులు

గూడూరు అర్బన్, జూన్ 13: వైద్యఖర్చుల నిమిత్తం గూడూరు పాన్‌బ్రోకర్స్, జ్యూవలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించినట్లు అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చెంచురామయ్య గురువారం తెలిపారు. స్థానిక మసీదువీధికి చెందిన అలీఫ్ గత 35ఏళ్లుగా తమ అసోసియేషన్ గుమస్తాగా పనిచేస్తున్నారన్నారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో వైద్యఖర్చుల నిమిత్తం అసోయేషన్ తరుపున రూ.80వేలు ఆర్థికసాయం అందజేశామన్నారు. కార్యక్రమంలో సురేష్, భాస్కర్, సతీష్, ప్రసాద్, రాజేష్, సుజన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆనంకు ఎమ్మెల్యే పాశం అభినందనలు



మంత్రి రామనారాయణరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరు, జూన్ 13: రాష్ట్ర మంత్రిగా బుధవారం ప్రమాణస్వీకారం చేసిన ఆనం రామనారాయణరెడ్డిని గురువారం విజయవాడలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపినట్లు పాశం తెలిపారు. కార్యక్రమంలో పాశం సంధ్యారాణి ఉన్నారు.

రేషన్ బియ్యం వాహనంపై దాడి



పగిలిన ఎండీయూ వాహనం అద్దం

వాకాడు, జూన్ 13: మండలంలోని కొండూరు గ్రామంలో ఎండీయూ వాహనంపై ఓ వ్యక్తి చేతితో దాడి చేయడంతో అద్దం పగిలిన ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. రేషన్ సరుకులను ఎందుకు ఇవ్వడం లేదని లబ్ధిదారుడైన ఎంబేటి సురేష్ గురువారం ఎండీయూ వాహన డ్రైవర్ హరిని ప్రశ్నించాడు. దీంతో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో లబ్ధిదారుడు సురేష్ చేతితో వ్యాన్ అద్దాలపై కొట్టడంతో పగిలిపోయాయి. జరిగిన ఘటనపై తహసీల్దారు నరసింహారావు సూచన మేరకు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

అందని పరిహారం

● వేట సాగక.. పూట గడవక.. మత్స్యకార గ్రామాల్లో ఆకలికేకలు

● నేటితో ముగియనున్న చేపల వేట నిషేధం



వేట ఆగిపోవడంతో 60 రోజులుగా సముద్రపు ఒడ్డున ఉన్న బోట్‌లు

కోట, జూన్ 13: కడలిని నమ్ముకొని జీవనం సాగించే గంగపుత్రులు 60 రోజులుగా ఆకలితో అలమటిస్తున్నారు. చేపలవేట నిషేధం అయిపోయినప్పటికీ నిషేధ పరిహారం పైసాకూడా అందకపోవడంతో అధికారులను శాపనార్థాలు పెడుతున్నారు. సముద్రతీర ప్రాంతాలైన కోట, వాకాడు, చిల్లకూరు మండలాల్లో 14 మత్స్యకార గ్రామాల్లో 1800 మంది మరబోట్‌లు కలిగి చేపలవేటకు వెళ్లే మత్స్యకారులు ఉన్నారు. వీరంతా చేపల వేటతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. సముద్రంలో చేపలు గుడ్లు పెట్టే దశ, పిల్లలు ఉత్పత్తి అయ్యే సమయంలో వాటికి ఎలాంటి భంగం కలిగించకుండా ఉండేందుకు మత్స్యశాఖ 61 రోజులపాటు చేపల వేటను నిషేధించింది. ఈ ఏడాది ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు ఆయా మండలాల్లోని మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా కఠినమైన ఆంక్షలు విధించింది. అప్పటి నుంచి మత్స్యకారులు చేపల వేటకు విరామం పలికారు. చేపలవేట తప్ప ఏ ఇతర పనులు చేతకాని మత్స్యకారులు ఇళ్లకే పరిమితమైపోయారు.

వేట నిషేధ సమయంలో పరిహారం ఏదీ....?

సముద్రంలో చేపలవేట నిషేధించిన కాలంలో అర్హులైన గుర్తింపుపొందిన ప్రతి మత్స్యకార కుటుంబానికి గత ప్రభుత్వం రూ.10వేలను పరిహారంగా ప్రకటించింది. ఆ పరిహారాన్ని నిషేధ సమయంలోనే అందించాల్సి ఉండగా, గత ప్రభుత్వంకాని, మత్స్యశాఖ అధికారులు కానీ పట్టించుకున్న పాపానపోలేదు. పరిహారం కోసం మత్స్యకార కుటుంబాలన్నీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నాయి. ప్రధానంగా కోట మండలం గోవిందపల్లిపాళెంలో మత్స్యకారుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వీరి ఆకలికేకలు, ఆర్తనాదాల గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో లబోదిబోమంటున్నారు.

అధికారులకు ముందేచెప్పాం

మత్స్యకారుల పరిహారంపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. ఇక్కడ వాస్తవ పరిస్థితులను తెలియజేశాం. మత్స్యకార కుటుంబాలను ఆదుకుంటాం. పరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

\- రెడ్యానాయక్, ఎఫ్‌డీవో

ఆర్‌అండ్‌బీ రోడ్డును పట్టించుకోరా...!

● ప్రమాదం అంచున చెరువు కట్ట

● ఒకప్పటి జాతీయ రహదారి.. ఇప్పటి ఆర్‌అండ్‌బీ రోడ్డు దుస్థితి



తుపాను అలలకు కోతకు గురైన ఆర్‌అండ్‌బీ రోడ్డు



రోడ్డును కప్పేస్తున్న ముళ్ల పొదలు

ఓజిలి, జూన్ 13: ఇది ఒకప్పటి జాతీయ రహదారి... కొల్‌కత్తా-చెన్నైకి ఏ వాహనం ప్రయాణం చేయాలన్నా మార్గం ఇదే. 1991లో ఓజిలి మండలం పెద్దపరియ క్రాస్‌రోడ్డు నుంచి నాయుడుపేట మండలం మల్లాం జంక్షన్ రోడ్డు వరకు జాతీయ రహదారికి బీజం పడింది. దీంతో ఓజిలి నుంచి పండ్లూరు మీదుగా నాయుడుపేటకు వెళ్లే ఈ జాతీయ రహదారి అప్పటి నుంచి ఆర్‌అండ్‌బీ రహదారిగా మారిపోయింది. ఈ మార్గం జాతీయ రహదారిగా ఉండే సమయంలో రోడ్డుకు తరచుగా మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాఖ అధికారులు చూసుకునేవారు. ఏటా మరమ్మతులతోపాటు జంగిల్ క్లియరెన్సు కూడా చేపట్టేవారు. గత ఐదేళ్లుగా అధికారులు ఈ రోడ్డుకు చేపట్టాల్సిన మరమ్మతులను పూర్తిగా విస్మరించారు. జంగిల్ క్లియరెన్సు కూడా చేపట్టకుండా కాలం వెళ్లదీశారు. ఈక్రమంలో ఓజిలి చెరువు కట్ట వద్ద ఈ రోడ్డు గత ఏడాది డిసెంబరులో వచ్చిన మిచౌంగ్ తుపాను కారణంగా పూర్తిగా దెబ్బతింది. ఓజిలి చెరువు కట్ట వద్ద రాములయ్యమాను ప్రాంతంలో ఏకంగా చెరువు కట్టపై ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు కోతకు గురైంది. అధికారులు మట్టితో కప్పిపెట్టారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో రోడ్డు చీలిపోయి ప్రమాదకరంగా ఉంది. మరోవైపు చెరువు కట్టకు పడమటి వైపు రోడ్డు తుపాను అలలకు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాలు కురిస్తే చెరువు కట్ట నిలిచే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువు కట్ట ప్రారంభం నుంచి పండ్లూరు క్రాస్ రోడ్డు వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డుకు జంగిల్ క్లియరెన్సు చేపట్టక పోవడంతో ద్విచక్ర వాహన చోదకులు సైతం ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు ఈ రోడ్డుకు మర్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కేంద్రమంత్రిని కలిసిన తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు



సన్మానిస్తున్న మాధవ నాయుడు

సూళ్లూరుపేట, జూన్ 13: కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును సూళ్లూరుపేటకు చెందిన తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పచ్చవ మాధవ నాయుడు గురువారం అమరావతిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

పాఠశాలలకు విద్యాసామగ్రి అందజేత

తడ, జూన్ 13: 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి మండలంలోని 1 నుంచి 10వ తరగతి వరకు గల 49 పాఠశాలలకు ప్రభుత్వం అందజేసే విద్యాసామగ్రి విడతల వారీగా రెండు రోజుల క్రితం స్థానిక ఎమ్మార్సీ కేంద్రానికి వచ్చింది. అందులో పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫాం, బెల్ట్, టై, బూట్లు తదితరాలు ఉన్నాయి. బ్యాగులు మాత్రం రావాల్సి ఉంది. గురువారం ఎంఈవో మల్లికార్జునరావు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వాటిని అందజేశారు.

డీఎస్సీతో ఉద్యోగ అవకాశాలు మెరుగు

గూడూరు, జూన్ 13: ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేపట్టిన చంద్రబాబు రాష్ట్రంలో డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు తొలి సంతకం పెట్టడం హర్షణీయమని ఏపీటీఎఫ్-1938 యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్‌కే బాబు గురువారం తెలిపారు.

వాహనాల తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

వెంకటగిరిటౌన్, జూన్ 13: పట్టణంలోని రాపూరు క్రాస్ రోడ్డు, పాలకేంద్రం, క్రాస్‌రోడ్డు వద్ద ఎస్ఐ నాయక్, రమణయ్య తన సిబ్బందితో గురువారం వాహనాలు తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ అనుమానస్పద వాహనాలను తనిఖీ చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు సరైన పత్రాలతో వాహనం నడిపేవిధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



సూళ్లూరుపేట, జూన్ 13: సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌లో గురువారం రాత్రి కదిలి వెళ్తున్న రైలును ఎక్కేందుకు ప్రయత్నించి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సూళ్లూరుపేట నుంచి చెన్నై వెళ్తున్న లోకల్ మెము రైలు మూడో ప్లాట్‌ఫారంపై కదిలే సమయంలో ఎక్కేందుకు ప్రయత్నించి జారి పడిపోవడంతో రెండు కాళ్లు తెగిపోయాయి. చేతులు కూడా నలిగి బలమైన గాయాలయ్యాయి. కొన ఊపిరితో ఉన్న క్షతగాత్రుడిని ప్రైవేట్ వాహనంలో వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదు. ఎరుపురంగు చొక్కా, లుంగీ ధరించి ఉన్నాడు. సుమారు 35 సంవత్సరాలు పైబడి వయస్సు ఉంటుంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు అంతర్రాష్ట్ర దోపిడీ దొంగల అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), జూన్ 13: ఇద్దరు అంతర్రాష్ట్ర దోపిడీ దొంగలను తిరుపతి క్రైం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి దాదాపు 25 లక్షలు విలువ చేసే 400 గ్రాముల బంగారు నగలు, 2.25 కిలోల వెండి ఆభరణాలు, టీవీలు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి క్రైం డీఎస్పీ రవికుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జిల్లాలో పలు ప్రాంతాల్లో దోపిడీలకు పాల్పడుతూ లక్షలాది రూపాయలు విలువ చేసే ప్రజలు సొత్తును అపహరిస్తున్నారు. ఈ క్రమంలో తిరుపతి, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, నారాయణవనం, వెంకటగిరి, చిత్తూరు పోలీసు స్టేషన్ల పరిధిలో 11 ఇంటి దొంగతనాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు అందాయి. ఎస్పీ ఆదేశాలతో రెండ్రోజులుగా నిందితుల కోసం క్రైం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. క్రైం డీఎస్పీ రవికుమార్ నేతృత్వంలో ఇన్స్‌పెక్టర్లు కళా వెంకటరమణ, రామకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు రవి, గోపీకృష్ణ, బసవరాజు రమేష్, శ్రీనివాస్, వినాయకం వేర్వేరు బృందాలుగా విడిపోయి గాలించారు. వేదిక్ యూనివర్సిటీ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని పట్టుకుని విచారించగా నేరాలు బయటపడ్డాయి. దాంతో వీరిని తమిళనాడు రాష్ట్రం నీలగిరి జిల్లా గూడళ్లూరు గ్రామానికి చెందిన మగేష్ మణికంఠ, పశ్చిమ గోదావరి జిల్లా తంగెళ్లమూడి గ్రామానికి చెందిన షేక్ అలీమొహిద్దీన్‌లుగా గుర్తించి, అరెస్టు చేశారు. మగేష్ మణికంటపై తిరుపతి, నారాయణవనం, రేణిగుంట, వెంకటగిరి ప్రాంతాల్లో 50 కేసులున్నాయి. షేక్ అలీ మొహిద్దీన్‌పై 40 కేసులుండగా, నిడదవోలు స్టేషన్‌లో రౌడీషీట్ ఉందని డీఎస్పీ తెలిపారు.

సంక్షేమం.. అభివృద్ధి టీడీపీకి రెండు కళ్లు: - ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట/టౌన్, జూన్ 13: సంక్షేమం... అభివృద్ధి తెలుగుదేశంపార్టీకి రెండు కళ్లు అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలోగురువారం సాయంత్రం ఎమ్మెల్యే విజయశ్రీ-పార్థసారథి దంపతులను టీడీపీ నాయకులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనతో రాష్ట్రాభివృద్ధి వెనక్కువెళ్లిందని, మరలా అభివృద్ధి జరగాలని ప్రజలు చంద్రబాబును ఆశీర్వదించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాయి, జీవీఆర్ నాయుడు, మురళీ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, మాల్యాద్రి నాయుడు, నరసింహ నాయుడు తదితరులు ఉన్నారు.

చంద్రబాబును కలిసిన టీడీపీ నేతలు

పెళ్లకూరు, జూన్ 13: సూళ్లూరుపేట టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంతో కలసి టీడీపీ నేతలు సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేశ్‌లను తిరుమలలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. దేవారెడ్డి నాగేంద్రప్రసాద్‌రెడ్డి, టీడీపీ ఎన్‌ఆర్‌ఐ పేరం వెంకటతేజ తదితరులు సీఎంను కలిసి దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పరదాల తొలగింపు



బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన పరదాలు

పరదాలు తొలగించిన అనంతరం బారికేడ్లు

తిరుమల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా తిరుమలలో ఏర్పాటు చేసిన పరదాలను పోలీసులు తొలగించారు.చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో పోలీసులు అతిథిగృహం సమీపంలో పరదాలను ఏర్పాటు చేశారు. దీనిపై సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి లోకేశ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గత సీఎం జగన్ పర్యటన తరహాలో అనవసరపు ఆంక్షలకు దూరంగా ఉండాలని ఆదేశించారు. పాత పద్ధతులను వీడాలని సూచించారు. దీంతో గురువారం ఉదయానికి పూర్తిస్థాయిలో పరదాలను తొలగించారు.

తండ్రిని చంపిన కూతురు

● అట్లకాడతో కొట్టి చంపిన వైనం

● ఇష్టంలేని పెళ్లి చేసుకొమ్మనడమే కారణం!

● హతుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు



హత్యకు గురైన దొరస్వామి (ఫైల్ ఫొటో)

మదనపల్లె అర్బన్, జూన్ 13: కన్న తండ్రిని ఓ కూతురు అట్లకాడతో కొట్టి దారుణంగా హత్య చేసింది. బుధవారం రాత్రి మదనపల్లె పీఅండ్‌టీ కాలనీలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం మేరకు... చిత్తూరు జిల్లా సదుం మండలం, చెరుకువారిపల్లెకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇ దొరస్వామి (62) మదనపల్లె పీఅండ్‌టీ కాలనీలో స్థిరపడ్డారు. దిగువ కురవంకలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆయన జూలైలో పదవీ విరమణ చేయాల్సి ఉంది. భార్య లత ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. బీఎస్సీ, బీఈడీ చదివిన కుమార్తె హరిత(24), దొరస్వామి కలిసి ఉంటున్నారు. తాను సన్నిహితంగా ఉన్న ఒకరికి రూ.10 లక్షలు ఇచ్చిన హరిత... కొద్ది రోజుల క్రితం తండ్రిపై ఒత్తిడి తెచ్చి నివాసం ఉంటున్న ఇంటిని తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకుంది. కుమార్తెకు పెళ్లి ప్రయత్నాలు చేస్తున్న దొరస్వామి ఓ సంబంధం చూశారు. అయితే ఆ అబ్బాయి వద్దంటూ హరిత తన తండ్రితో గొడవ పడింది. బుధవారం రాత్రి 11.45 గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి అరుపులు, కేకలు వినపడటంతో చుట్టుపక్కల వారు ఇంటి వద్దకు చేరుకుని, రక్తపు మడుగులో ఉన్న దొరస్వామిని గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. మదనపల్లె వన్‌టౌన్ సీఐ వల్లీబసు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. విచారణలో మొదట్లో పొంతన లేని సమాధానాలు చెప్పిన హరిత తరువాత నేరాన్ని అంగీకరించింది. అట్లకాడతో తలపై బలంగా మోది హత్య చేసినట్లు ఒప్పుకుంది. నిందితురాలిని వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. హత్య జరిగిన ఇంటిని, పరిసరాలను గురువారం ఉదయం మదనపల్లె డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి సందర్శించారు. ఈ సంఘటనపై మదనపల్లె రూరల్ సీఐ శేఖర్, వన్‌టౌన్ సీఐ వల్లీబసు, టూటౌన్ సీఐ యువరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు. హతుడి బంధువు డాక్టర్ నారాయణయ్య ఫిర్యాదు మేరకు హరితపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు.

పద్మావతి అమ్మవారి సేవలో సీఎం చంద్రబాబు



సీఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న పులివర్తి నాని దంపతులు

తిరుచానూరు, జూన్ 13: ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశాక తొలిసారిగా తిరుచానూరులోని పద్మావతి అమ్మవారిని గురువారం కుటుంబ సమేతంగా చంద్రబాబు నాయుడు దర్శించుకున్నారు. ఆలయం వద్ద సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దంపతులకు జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో గోవిందరాజన్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మొదట వీరు ధ్వజస్తంభానికి నమస్కరించాక గర్భాలయంలో మూలమూర్తిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ వేదపండితులు ఆశీర్వచన మండపంలో వేదాశీర్వచనం చేసి.. అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో సుమారు 20 నిమిషాలు గడిపారు. అనంతరం చంద్రబాబు ఆలయం వెలుపలకు బయటకు రాగానే భక్తులు, స్థానికులు సీఎం.. సీఎం అంటూ నినాదాలు నినాదాలు చేయడంతో వారిని వారించి ఆలయం వద్ద గోవిందనామస్మరణ చేయాలని.. అభివాదం చేసి బయల్దేరి వెళ్లారు. అంతకు ముందు ఆలయం వద్ద సీఎం చంద్రబాబుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు స్వాగతం పలికారు. చంద్రబాబుతోపాటు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి ఉన్నారు. గతంలో వీవీఐపీలు దర్శనానికి వస్తే ఆలయం వద్ద దుకాణాలు మూసి పరదాటు కట్టి భక్తులకు ఇబ్బంది కల్గించేవారు. చంద్రబాబు రాక సందర్భంగా ఎలాంటి హడావుడి లేకుండా యథావిధిగా స్థానికులు, భక్తులు ఆలయ పరిసరాల్లో కలియదిరిగారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, బాబుస్వామి, సూపరింటెండెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.











తిరుమలలో యాత్రికుల మధ్య దూసుకెళుతున్న చంద్రబాబు-అఖిలాండం వద్ద టెంకాయ కొడుతూ-పెద్ద జీయర్‌స్వామి ఆశీస్సులందుకుంటున్న చంద్రబాబు కుటుంబం-శ్రీవారి ఆలయంలోని రంగనాయక మండపంలో కుటుంబ సభ్యులతో చంద్రబాబు

శాస్త్రోక్తంగా గురుదక్షిణామూర్తికి పూజలు



శ్రీకాళహస్తి, జూన్ 13: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మేథో గురుదక్షిణామూర్తికి గురువారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ముందుగా కలశ ప్రతిష్ఠ ఏర్పాటు చేశారు. అనంతరం వినాయక పూజల కలశ పూజ వైదిక కత్రువులు నిర్వహించారు. స్వామివారికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేళ జలాలతో అభిషేకం నిర్వహించారు. పూలు, స్వర్ణాభరణాలతో విశేషంగా అలంకరించి ,దూప, దీప నైవేద్యాలు సమర్పించారు. హారతులు ఇచ్చారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్‌కు ముక్కంటి ప్రసాదాలు



సత్యకుమార్‌ను సన్మానిస్తున్న కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, జూన్ 13: మంత్రి సత్యకుమార్‌ను గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ ఇన్‌చార్జి కోలా ఆనంద్ విజయవాడలోని పార్టీ కార్యాలయంలో కలిశారు. ఆయనను ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నాయకులు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎస్వీ రమణ, సజ్జా హరీష్, భరత్‌కుమార్‌నాయుడు, నాని తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

శ్రీకాళహస్తి, జూన్ 13: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. వారు మాట్లాడుతూ రక్తదాత దినోత్సవం పురస్కరించుకుని 10గంటలకు రక్తదాన శిబిరం ఉంటుందన్నారు. ప్రస్తుతం రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయన్నారు. ప్రజలు శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

పాఠశాలల్లో కొత్త విద్యార్థులు చేరిక



పిల్లలను పాఠశాలకు తీసుకు వస్తున్న ఉపాధ్యాయులు

బుచ్చినాయుడుకండ్రిగ, జూన్ 13: కుక్కంబాకంలోని ఉపాధ్యాయులు గురువారం ఇంటింటా తిరిగి కొత్త విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్లారు. పాత విద్యార్థులతో పాటు ఒకటవ తరగతిలో చేరే వారిని గుర్తించి పాఠశాలలో చేర్పేలా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు రమేష్, కొందరామ్‌లు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాతో పాటు పుస్తకాలు, యూనిఫాం తదితర వాటిని ఉచితంగా అందజేస్తారన్నారు.

విధులకు డుమ్మా కొడుతున్న సచివాలయ సిబ్బంది



ఖాళీగా ఉన్న సిబ్బంది కుర్చీలు

బుచ్చినాయుడుకండ్రిగ, జూన్ 13: కుక్కంబాకం సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 11మంది పనిచేస్తుండగా ఒకరు సెలవులో ఉన్నారు. మిగత పది మందిలో గురువారం ముగ్గురు మాత్రమే విధుల్లో ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ తరువాత సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం వీరి కోసం ప్రజలు నిరీక్షించారు. అధికారులు స్పందించి సిబ్బంది విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రేషన్ కార్డులు లేక అడ్మిషన్లకు ఇబ్బందులు

కేవీబీపురం, జూన్ 13: పాఠశాలల్లో కొత్తగా చేరే కొంతమంది విద్యార్థులు రేషన్‌కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారు. పాత కార్డులు ఇవ్వకపోవడం ఒక కారణమైతే ఎన్నికల సమయంలో సంబంధిత యాప్‌ను మూసివేయడంతో అవస్థలు తప్పడంలేదు. పాతకార్డులు లేక కొత్తవి తీసుకునే అవకాశం లేక అడ్మిషన్లకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కార్డులు లేనివారికి ప్రత్యామ్నాయం సూచించాలని వారు కోరుతున్నారు.

పథకాల లబ్ధి సొమ్ము విడుదల చేయండి



బ్యాంకు మేనేజరుకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

వరదయ్యపాళెం, జూన్ 13: పథకాల లబ్ధి సొమ్ము తమకు ఇప్పించాలని రాచర్ల, సీఎల్ఎన్‌పల్లి, కళత్తూరు, రాళ్లపాడు గిరిజన వెలుగు సంఘ మహిళలు బ్యాంకు మేనేజరును కోరారు. గురువారం సీపీఐ నాయకులతో కలిసి వారు మేనేజరుకు వినతిపత్రం అందజేశారు. బాధితులు మాట్లాడుతూ గతంలో వెలుగు అధికారులు తమ ప్రమేయం లేకుండా రుణాలు తీసుకున్నారన్నారు. వారిపై క్రిమినల్ కేసులు కూడా పెట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో పింఛను, అమ్మ ఒడి తదితర పథకాల లబ్ధి సప్తగిరి గ్రామీణ బ్యాంకులోని తమ ఖాతాల్లో జమ అయిందన్నారు. బ్యాంకు అధికారులు ఖాతాలను హోల్డ్‌లో పెట్టడంతో డబ్బులు అందడంలేదన్నారు. ఇప్పటికైనా డబ్బులు ఇప్పించాలని బ్యాంకు మేనేజరును కోరారు. సీపీఐ నాయకులు చిన్నిరాజ్, తరుణ్‌కుమార్, మురళి, చంద్ర పాల్గొన్నారు.

పుత్తూరు వార్తలు



ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ అధికారులు

పుత్తూరు అర్బన్, జూన్ 13: నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌ను పుత్తూరు మున్సిపల్ అధికారులు కలిశారు. గురువారం మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ఎం రెడ్డితో పాటు అధికారులు ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

శ్రీకాళహస్తి

సత్యవేడు

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



శ్రీకాళహస్తి, జూన్ 13: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యాన్నదాన పథకానికి గురువారం విశాఖపట్నానికి చెందిన భక్తులు పోతురాజు దంపతుల పేరు మీద రూ.లక్ష విరాళం అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. ఆలయ అధికారులు సతీష్‌మాలిక్, నాగభూషణంనాయక్, సిబ్బంది రవి, గోపాల్, శ్రీనాథ్, పార్థసారథి పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షిద్దాం

శ్రీకాళహస్తి, జూన్ 13: మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణ పరిరక్షణ సమితి ఆర్గనైజర్ కన్నావరం హరిబాబు అన్నారు. పట్టణంలోని హరిశ్చంద్ర స్మశాన వాటికలో సుమారు 50మొక్కలను గురువారం నాటారు. ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటి వాటిని సంరక్షించి భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సుమారు 5వేల మొక్కలను రైతులకు ఉచితంగా అందించినట్లు తెలిపారు. హేమంత్, సుబ్రహ్మణ్యం, ఈశ్వరయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

బొకేలు,పూలమాలలు తేవద్దు: సుధీర్

శ్రీకాళహస్తి, జూన్ 13: ఎమ్మెల్యేగా బొజ్జల సుధీర్‌రెడ్డి విజయం సాధించాక పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. శుభాకాంక్షలు తెలిపే వారెవరూ బొకేలు, పూలమాలలు, శాలువాలు తీసుకురావద్దని సూచించారు.

దొడ్లమిట్టలో ఘనంగా గంగమ్మ జాతర

రేణిగుంట, జూన్ 13: కరకంబాడి పంచాయతీ పరిధిలోని దొడ్లమిట్టలో గురువారం గ్రామదేవత గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఉదయం నడివీడి గంగమ్మకు అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి గ్రామప్రజలు అంబళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి రాజేంద్ర, నాగరాజురెడ్డి, ధనంజయులు, శ్రీను, నవీన్, సుధాకర్ తదితరుల పాల్గొన్నారు.

రేణిగుంట రైల్వే స్టేషన్లో 'చెక్క'చెదరని బెంచీలు



తిరుపతి (ఆటోనగర్) జూన్13: దక్షిణ భారత దేశంలో శతాబ్దం క్రితం ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చెక్క బెంచీలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ప్రయాణికులకు ఉపయోగపడుతున్నాయి. ఆంగ్లేయుల హయాంలో ప్రయాణికుల కోసం 130 ఏళ్ల క్రితం రేణిగుంట రైల్వే స్టేషన్‌లో టేకు కొయ్యలతో అప్పటి మద్రాస్ సదనన్ మరాఠా రైల్వే (ఎంఎస్ఎంఆర్) అధికారులు వీటిని ఏర్పాటు చేశారు. శతాబ్దం గడచినా టేకు బెంచీలు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు సేవలందిస్తున్నాయి. ఇటీవల స్టేషన్‌లో ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పించిడానికి ఏర్పాటు చేసిన స్టీల్ కుర్చీలు కూడా మరమ్మతులకు గురయ్యాయి. ఈ బెంచీలు మాత్రం పటిష్టంగా ఉన్నాయి. కొన్ని బెంచీలను అధికారులు తమ సిబ్బంది అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇవి మరో 50 ఏళ్ళు నిలిచి ఉపయోగపడతాయని అధికారులు,ఉద్యోగులు భావిస్తున్నారు.

పాఠశాలల్లో సమస్యల పాత పాఠాలు..



బాలుర హైస్కూలులో అసంపూర్తిగా తరగతి గది నిర్మాణం

సత్యవేడు, జూన్ 13: పాఠశాలలు గురువారం తెరుచుకున్నాయి. గత ప్రభుత్వ నిర్లక్ష్య. దోరణి కారణంగా పలు పాఠశాలల్లో మౌలిక వసతుల లేమి, తరగతి గదుల కొరత తదితర సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయి. మండలంలో 53 ప్రాథమిక, 9 ఉన్నత, ఐదు ప్రాథమికోన్నత, రెండు గురుకుల పాఠశాలలున్నాయి. 32 పాఠశాలలో వైసీపీ హయాంలో ఆర్భాటంగా ప్రారంభించిన నాడు-నేడు పనులు ఏడాదిగా అసంపూర్తిగానే ఉన్నాయి. రెండోదశ కింద సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నత్తతో పోటీపడుతున్నాయి. సత్యవేడు బాలికల ఉన్నత పాఠశాల-ప్లస్‌లో పనులు కొలిక్కి రాలేదు. మరుగుదొడ్లు సైతం పూర్తికాక పోవడంతో విద్యార్థినులకు ఇబ్బందులు తప్పలేదు. బాలుర ఉన్నత పాఠశాల, కన్నవరం, ఇరుగుళం, శిరుణంబూదూరు తదితర పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో కూడా అరకొర గదులతో సతమతమవ్వాల్సి వస్తోంది.



గర్ల్స్ హైస్కూల్ ప్లస్‌లో అసంపూర్తిగా మరుగు దొడ్ల నిర్మాణం

పాఠశాలల సమస్యలపై కొత్త ప్రభుత్వం దృష్టి సారించి అబివృద్ధి పనులను వేగవంతం చేయాలని విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు సాదర వీడ్కోలు



సీఎం చంద్రబాబుకు వీడ్కోలు పలుకుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు

రేణిగుంట, జూన్ 13: ముఖ్యమంత్రి చంద్రబాబు, కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించున్న అనంతరం గురువారం మధ్యాహ్నం 12.45గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయం వెలుపల ప్రత్యేక గ్యాలరీలోని టీడీపీ కార్యకర్తలు, ప్రజలను సీఎం ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ప్రత్యేక విమానంలో విజయవాడకు పయనమయ్యారు. ముఖ్యమంత్రికి కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, డీఐజీ షిమోషి, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, సుగుణమ్మ, వరప్రసాద్, మనోహర్, టీడీపీ నాయకులు మబ్బు దేవనారాయణరెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), జూన్ 13: తిరుపతిలోని పలు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని రూరల్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 1.5 కిలోల గంజాయి, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. సీఐ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. కర్ణాటక రాష్ట్రం మైసూరు జిల్లా గిరిదర్శిని లేఅవుట్‌లో ఉంటున్న భరత్, యలహంకకు చెందిన కార్తీక్ అంజన్ కుమార్ కొంతకాలంగా తిరుపతిని అడ్డాగా చేసుకుని గంజాయి విక్రయిస్తున్నారు. వీరు బెంగళూరు నుంచి గంజాయిని దిగుమతి చేసుకుని, ఇక్కడ విక్రయించి, సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై అందిన సమాచారంతో తిరుపతి రూరల్ మండలం రామానుజపల్లె సర్కిల్ వద్ద సీఐ వినోద్‌కుమార్, ఎస్ఐ షేక్షావల్లి, సిబ్బంది కలసి తనిఖీలు చేపట్టారు. ఇద్దరు బ్యాగులతో అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకుని విచారించారు. వారి వద్ద చిన్న, చిన్న ప్యాకెట్లు కలిగిన గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వీరితోపాటు చిన్నపిల్లవాడు ఉన్నాడు. వారి వద్ద నుంచి రెండు బైక్‌లు, 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి.. తిరుపతి జడ్జి వద్ద హాజరు పరచగా నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. బాలుడిని జువైనల్ హోమ్‌కు తరలించాలని ఆదేశించారు.

'హంస' తాలుకా ఎన్నికలు ఏకగ్రీవం



ప్రమాణం చేస్తున్న మెడికల్ అసోసియేషన్ సభ్యులు

శ్రీకాళహస్తి, జూన్ 13: ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ అసోసియేషన్ (హంస) శ్రీకాళహస్తి తాలుకా ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. అసోసియేషన్ సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో నిర్వహించారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజా ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా .నాగరాజు, ఉపాధ్యక్షులుగా పి.జయలక్ష్మి, టీకే విజయకుమారి, గంగమ్మ, జె.సుభాషిణి, కార్యదర్శిగా పి.గౌరి, కోశాధికారిగా ఎ.ముఖేష్‌నాథ్‌ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శిగా లీలాప్రసాద్, మహిళా కార్యదర్శిగా డి.లత, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఖాదర్, సంయుక్త కార్యదర్శులుగా కె.మధుసూదన్, భానుప్రకాష్, కామాక్షి, మణెమ్మ, సభ్యులుగా అశోక్, జ్యోతి, ఫర్హానా, రేవతి, భారతి, సంధ్య ఎన్నికయ్యారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.48 కోట్లు

తిరుమల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.48 కోట్లు లభించింది. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ బుధవారం పరకామణి లెక్కింపులు నిర్వహించి, గురువారం ఉదయం ప్రకటించింది. బుధవారం 75,068 మంది భక్తులు దర్శించుకోగా, 33,372 మంది తలనీలాలు సమర్పించారు.

మంత్రికి సమస్యలపై వినతి



సత్యకుమార్‌యాదవ్‌ను కలిసిన బీజేపీ నాయకులు

కేవీబీపురం, జూన్ 13: రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను మండల బీజేపీ అధ్యక్షుడు మునిశేఖర్ యాదవ్ గురువారం విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మండల పార్టీ నాయకులు సిద్దుల య్యగౌడ్, రజక సంఘం అధ్యక్షుడు మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేసిన వారిని శిక్షించకపోతే వ్యవస్థపై ప్రభావం

- ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు



రఘురామకృష్ణరాజుకు స్వాగతం పలుకుతున్న టీడీపీ నాయకులు

రేణిగుంట, జూన్ 13: తప్పు చేసిన వారిని శిక్షించకపోతే వ్యవస్థపై ఆ ప్రభావం చూపుతుందని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు అభిప్రాయపడ్డారు. గురువారం రేణిగుంట విమానాశ్రయంలో ఆయనకు టీడీపీ నాయకులు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో తనపై జరిగిన దాడిపై మెడికల్ రిపోర్ట్‌తో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పాలన మారిన తరువాత పోలీసులు తీరు కూడా మారాలన్నారు. ఏ పదవిచ్చినా బాధ్యతగా వ్యవహరిస్తానన్నారు. అనంతరం తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

తిరుమలలో వృద్ధుడి మృతి

తిరుమల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో గురువారం ఓ వృద్ధుడు మృతి చెందాడు. ప్రధాన కల్యాణకట్ట లోని మరుగుదొడ్ల సమీపంలో సుమారు 60 ఏళ్ల వయసున్న వ్యక్తి ఎలాంటి కదలికల్లేకుండా పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. అక్కడేఉన్న వైద్య సిబ్బంది పరిశీలించి, నాడి తక్కువగా కొట్టుకుంటోందని తెలియజేయడంతో అశ్విని ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి.. అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. కాగా, వృద్ధుడి వ్యక్తిగత వివరాలేమీ లభ్యం కాలేదు. ఆచూకీ తెలిసినవారు 0877 2263654, 94407 96771 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

ఎయిర్‌పోర్టుకు మంచి రోజులు

- విమాన మంత్రిత్వ శాఖ దక్కడంతో ప్రయాణికుల్లో చిగురించిన ఆశలు
- అంతర్జాతీయ స్థాయి అభివృద్ధికి ఛాన్స్
- తిరుమలకు పెరగనున్న తాకిడి
- ఎయిర్‌కార్గోకు దండిగా అవకాశాలు



రేణిగుంట విమానాశ్రయం

రేణిగుంట, జూన్ 11: రేణిగుంట విమానాశ్రయం అభివృద్ధిపై ఆశలు చిగురించాయి. కేంద్రంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఇక్కడి ఎయిర్‌పోర్టుకు మంచిరోజులు వస్తాయని ప్రయాణికులు విశ్వసిస్తున్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు రోజూ అధిక సంఖ్యలో భక్తులు విమానాల్లో వస్తుంటారు. విదేశీ భక్తులు కూడా వస్తుంటారు. ఈ విమానాశ్రయంలో అంతర్జాతీయ స్థాయి విమానాలు దిగే అవకాశం లేకపోవడంతో చాలామంది చెన్నై, హైదరాబాద్ విమానాశ్రయాలకు చేరుకుని అక్కడినుంచి కనెక్టింగ్ విమానాలలో రేణిగుంట వస్తున్నారు. ఇప్పటివరకూ ఈ ఎయిర్‌పోర్టు అంతర్జాతీయ స్థాయిలో దీన్ని అభివృద్ధి చేసేందుకు సరైన ప్రయత్నాలు జరగలేదు. ఈ దిశగా కృషి మొదలైతే విమానాశ్రయానికి ఎయిర్ ట్రాఫిక్ పెరుగుతుంది. దేశంలోని మరిన్ని ప్రాంతాల నుంచి డొమెస్టిక్ విమానాల రాకపోకలు పెరుగుతాయని భావిస్తున్నారు. ఫలితంగా ఆదాయం కూడా పెరుగుతుంది.

డీజీసీఏ అనుమతులకు నిరీక్షణ

రేణిగుంట విమానాశ్రయంలో అంతర్జాతీయ విమానాలు దిగేందుకు ఇప్పటికే రన్‌వేలను విస్తరించారు. ఢిల్లీ నుంచి అనుమతులు రావడమే తరువాయి. కేంద్ర మంత్రి చొరవ తీసుకుంటే ఆగమేఘాలపై అనుమతులు వస్తాయంటున్నారు. ఈ ఎయిర్‌పోర్టుకు చెన్నై విమానాశ్రయం ద్వారా సిగ్నలింగ్ వ్యవస్థ కొనసాగుతోంది. హైదరాబాద్ నుంచి రేణిగుంటకు విమానంలో వచ్చే క్రమంలో సగభాగం శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి టవర్ సిగ్నల్స్ అందుతాయి. సగభాగం చెన్నై నుంచి అందుతాయి. విమానాల సురక్షిత రాకపోకలకు ఇవి ఎంతో కీలకం. ప్రమాదాల నివారణకు దోహదపడతాయి. వాతావరణ మార్పుల సమయంలో ప్రమాదం జరగకుండా సిగ్నలింగ్ వ్యవస్థ భద్రతగా నిలుస్తుంది. గతంలో చిత్తూరు జిల్లాకు బయలుదేరిన మాజీ సీఎం వైఎస్సార్ విమాన ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు ఇక్కడ సిగ్నలింగ్ వ్యవస్థ లేదని గుర్తించారు. అయినా దాని ఏర్పాటుకు ప్రయత్నాలు చేయలేదు. కృష్ణపట్నం పోర్టు, దుగ్గరాజపట్నం పోర్టుకు నేవల్ రక్షణ వ్యవస్థ ఏర్పాటైతే తద్వారా రేణిగుంట విమానాశ్రయానికి సొంతసిగ్నల్ టవర్‌ను ఏర్పాటు చేసుకోవచ్చునని అధికారులంటున్నారు.

ప్రచారం లేక మూతపడిన కార్గో

ఇక్కడి పాత విమానాశ్రయంలో కరోనా ముందు విమాన కార్గో ఏర్పాటు చేశారు. దీనిపై విస్తృత ప్రచారం చేయకపోవడంతో ఎవరికీ తెలియడం లేదు. విమాన కార్గోను పునఃప్రారంభిస్తే ఆదాయం పెరిగే అవకాశముంది. ఎయిర్‌పోర్టుకు చేరువగా ఆరు లేన్ల నేషనల్ హైవే ఉంది. దీంతో పాటు శ్రీసిటీకి కనెక్టింగ్ రోడ్లను ఏర్పాటు చేస్తే అక్కడి ఉత్పత్తులు చెన్నై నుంచి కాకుండా రేణిగుంట నుంచే రవాణా చేయవచ్చు. కడప, నెల్లూరు జిల్లాలో మామిడి పండ్లు, అరటిపండ్లు, బొప్పాయి, నెల్లూరు చేపలు, రొయ్యలు లాంటివి ఈ కార్గో ద్వారా ఎగుమతి చేసుకునే వీలుంటుంది. మన రాష్ట్రానికి చెందిన నాయకుడు విమానయాన శాఖ బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో రేణిగుంట ఎయిర్‌పోర్టు అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

పొంచి ఉన్న కంచి ప్రభావం

అరక్కోణం-కాంచీపురం ప్రధాన రహదారి మధ్య అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని తమిళనాడు ప్రభుత్వం కృతనిశ్చయంతో అడుగులేస్తోంది. ఇప్పటికే వంద ఎకరాల స్థలాన్ని గుర్తించింది.. అరక్కోణం నుంచి నగరికి కేవలం 25 కిలోమీటర్లు. తిరుమలకు 80 కిలోమీటర్లు. ఈ విమానాశ్రయం నిర్మిస్తే ఆ ప్రభావం రేణిగుంటపై పడే అవకాశముంది. రేణిగుంటలో అంతర్జాతీయ విమానాలు దిగే వీలు లేకపోవడంతో విదేశీ భక్తులు కంచికి వచ్చి రోడ్డు మార్గాన తిరుమలకు వస్తారని చెబుతున్నారు